


విజయభాను




విశాఖపట్నం, శనివారం 18-05-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 215 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# ముగిసిన ప్రచారపర్వం

- చివరి వరకూ హోరాహోరీ..
- 70 రోజుల పాటు ప్రచారపర్వం
- చివరి పోలింగ్ మే 19
- ఇక మే 23పైనే అందరి దృష్టి



ఢిల్లీః సుమారు 70 రోజుల పాటు దేశవ్యాప్తంగా సందడి చేసిన ఓట్ల పండగ ప్రచార పర్వానికి శాశ్వతంగా తెరపడింది. మే 19న జరిగి చివరి విడత పోలింగ్ ప్రచారం శుక్రవారం సాయంత్రంతో ముగిసింది. సార్వత్రిక ఎన్నికల ప్రచార పర్వానికి తెరపడింది. సుమారు 70 రోజులుగా దేశవ్యాప్తంగా సందడి చేసిన ఎన్నికల హంగామాకు బ్రేక్ పడింది. శుక్రవారం సాయంత్రం 5 గంటలతో మైకులు మూగబోయాయి. ఇక అందరి దృష్టి మే 23న

తరువాయి 2లో..

## చరిత్ర సృష్టించబోతున్నాం

- భారీ మెజార్టీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం
- మన ప్రజాస్వామ్యంతో ప్రపంచాన్నే మెప్పించాం
- తొలిసారి మీడియా ముందుకు ప్రధాని మోదీ




దిల్లీ: సార్వత్రిక ఎన్నికల్లో భారీ మెజార్టీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. దిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో భాజపా జాతీయ అధ్యక్షుడు అమిత్‌షాతో కలిసి ఆయన మాట్లాడారు. గత ఐదేళ్ల కాలంలో మోదీ మీడియా సమావేశంలో మాట్లాడటం ఇదే తొలిసారి.

ఈ సందర్భంగా ఐదేళ్లు దేశానికి సేవ చేసే అవకాశమిచ్చిన ప్రజలకు మోదీ కృతజ్ఞతలు తెలిపారు. మన ప్రజాస్వామ్యం ఎంతో విలువైనదని, దీంతో ప్రపంచాన్నే మెప్పించామని మోదీ అన్నారు. ప్రజలకోసమే నేను ఆలోచిస్తున్నానంటూ ఎన్నికల ప్రచార సభల్లోని మాటలను గుర్తు చేశారు. జాతిపిత మహాత్మాగాంధీని హత్యచేసిన నాథూరాం గాడ్సేని గొప్పదేశ భక్తుడంటూ సాధ్వి ప్రజ్ఞాసింగ్ చేసిన వ్యాఖ్యలపైనా మోదీ స్పందించారు. ఆ వ్యాఖ్యలతో పూర్తిగా విభేదిస్తున్నామని స్పష్టం చేశారు. ఆ వ్యాఖ్యలు పూర్తిగా ఆమె వ్యక్తిగతమని చెప్పారు.

భాజాపా అధ్యక్షుడిగా అమిత్‌షా మీడియా సమావేశం నిర్వహించారనీ, ప్రధాని హోదాలో విలేకరులు అడిగిన కొన్ని ప్రశ్నలకు సమాధానమివ్వలేనని చెప్పారు. అంతకుముందు పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా మాట్లాడుతూ.. ఎన్నికల నేపథ్యంలో భాజపా చేపట్టిన వివిధ ప్రచార కార్యక్రమాలు, గత ఐదేళ్లలో భాజపా ప్రభుత్వం సాధించిన అభివృద్ధి గురించి వివరించారు.

## ఏపీ ఎడ్‌సెట్ ఫలితాలు విడుదల





అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ఎడ్‌సెట్ ఫలితాలు శుక్రవారం విడదలయ్యాయి. ఫలితాలను రాష్ట్ర సాంకేతిక విద్యామండలి ఛైర్మన్ ఎస్.విజయరాజు విజయవాడలో

తరువాయి 2లో..

## ఏకపక్ష నిర్ణయం సరికాదు

- నెలరోజుల తరువాత రీపోలింగా!?
- మోదీ, అమిత్‌షాలకు తలొగ్గిన ఈసీ
- ఎన్నికల ముఖ్య అధికారులతో భేటీ
- మీడియా సమావేశంలో చంద్రబాబు



దిల్లీ: కేంద్ర ఎన్నికల సంఘం ముఖ్య అధికారులతో తెదేపా జాతీయ అధ్యక్షుడు, ఏపీ సీఎం చంద్రబాబు భేటీ ముగిసింది. చిత్తూరు జిల్లా చంద్రగిరి అసెంబ్లీ నియోజకవర్గంలోని ఐదు పోలింగ్ బూత్‌ల్లో రీపోలింగ్‌కు ఆదేశించడంపై అభ్యంతరం వ్యక్తంచేస్తూ కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ సునీల్ అరోడా, ఇతర కమిషనర్లతో భేటీ అయిన సీఎం.. ఎన్నికల సంఘం వ్యవహరిస్తున్న తీరును ప్రశ్నించారు. తొలుత చంద్రగిరిలో రీపోలింగ్ వ్యవహారంపై రాసిన లేఖను సీఈసీకి అందజేశారు.

తరువాయి 2లో..

## కల్వర్టు ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు

### 25మందికి స్వల్పగాయాలు.. ఐదుగురి పరిస్థితి విషమం

జైపూర్: మంచిర్యాల జిల్లా జైపూర్ వద్ద భారీ ప్రమాదం తప్పింది. ఆర్టీసీ బస్సు కల్వర్టును ఢీకొట్టింది. కల్వర్టను ఢీకొట్టిన బస్సు పక్కకు ఒరిగిపోయింది. ఈ ప్రమాదంలో 25 మంది ప్రయాణికులకు స్వల్ప గాయాలు కాగా.. తీవ్రంగా గాయపడిన ఐదుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం. ఈ ఘటనపై స్థానికులు, ప్రయాణికులు తెలిపిన వివరాల ప్రకారం.. మంచిర్యాల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు 45 నుంచి 50 మంది ప్రయాణికులతో మంచిర్యాల

తరువాయి 2లో..

## ఓటమి భయంతో దిగజారుడు ప్రసంగాలు

- ఓడిపోబోతున్నట్టు చంద్రబాబు గ్రహించారు
- వైకాపా అధికార ప్రతినిధి అంబటి రాంబాబు



హైదరాబాద్ : చంద్రబాబు జూన్8 వతేదీవరకు ముఖ్యమంత్రిని అన్నారే కానీ, ఆ తర్వాత కూడా తానే ముఖ్యమంత్రిని అని చెప్పలేకపోయారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అంబటి రాంబాబు అన్నారు. తాను ఓడిపోబోతున్నట్లు చంద్రబాబునాయుడు గ్రహించారు కాబట్టే ఇలాంటి మాటలు ఆయన నోటినుంచి వచ్చాయని తెలిపారు. పోలింగ్ పూర్తి అయినప్పటి నుంచి చంద్రబాబు మాటతీరులో మార్పు వచ్చిందన్నారు. ప్రజాస్వామ్యంలో ఏవిధమైన ఫలితాలు వచ్చినా హుందాగా స్వీకరించాలని సూచించారు.

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో అంబటి రాంబాబు మాట్లాడుతూ.. 'ఆరు వారాల్లో 8మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఇలాంటి అంశంపై చంద్రబాబు నాయుడు దృష్టిసారించకుండా ఢిల్లీ యాత్రలు చేస్తున్నారు. దళితులతో ఓటు వేయించకుండా అక్కడి అగ్రవర్ణాలు అడ్డుపడ్డారని మా పార్టీ చంద్రగిరి అభ్యర్థి ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. చంద్రగిరిలో మా అభ్యర్థి ఏడు కేంద్రాలలో రీపోలింగ్ నిర్వహించాలని ఏప్రిల్ 12వ తేదీన ఫిర్యాదు చేశారు. దానిపై విచారించి ఈసీ ఐదు కేంద్రాలలో రీపోలింగ్ నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఎన్నికల సంఘానికి అన్ని సాక్ష్యాధారాలు అందచేసిన తర్వాతనే ఈ నిర్ణయం వెలువడింది.

దీనిపై చంద్రబాబు, తెలుగుదేశం పార్టీ నాయుకులు నానా హడావుడి చేస్తున్నారు. చంద్రబాబు రీపోలింగ్ అప్రజాస్వామికం అని ప్రకటిస్తున్నారు. రీపోలింగ్ అప్రజాస్వామికం అని ఎలా చెబుతారు. చంద్రబాబు మాటల్లో చెప్పాలంటే అసలు ఎన్నికలే అప్రజాస్వామ్యం అన్నట్లుగా ఉంది. చంద్రబాబు తీరు చూస్తే శాశ్వతంగా తానే ముఖ్యమంత్రిగా ఉండాలనే ప్రయత్నం చేస్తున్నారు. ఆయనో రాజులాగా, వారి అబ్బాయి యువరాజులా ఉండాలని భావిస్తున్నట్లున్నారు. వెబ్ క్లిప్పింగ్‌లలో దృశ్యాలు సరైనవా కావా అనేది తెలుగుదేశం పార్టీ స్పష్టం చేయాలి. ఓటమి భయంతో చంద్రబాబు దిగజారి మాట్లాడుతున్నారు. విషయాన్ని తప్పుదారి పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారు. చంద్రగిరిలో ఐదు కేంద్రాలలో రీపోలింగ్

తరువాయి 2లో..

## ప్రణాళిక ప్రకారం జరగాల్సిన పనులు ఎందుకు ఆలస్యమౌతున్నాయి?

భద్రాద్రి కొత్తగూడెం: సీతారామ ప్రాజెక్టు పనుల్లో ఆలస్యంపై తెలంగాణ రాష్ట్ర సీఎంవో ప్రత్యేక అధికారిణి స్మితా సబర్వాల్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రాజెక్టు గుత్తేదారు, కంపెనీ ప్రతినిధులు, అధికారుల తీరుపై ఆమె మండిపడ్డారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో శుక్రవారం పర్యటించిన స్మితా సబర్వాల్.. అశ్వాపురం మండలంలోని కొత్తూరు గ్రామంలో సీతారామ సాగునీటి ప్రాజెక్టు పనుల్ని పరిశీలించారు. ప్రణాళిక ప్రకారం జరగాల్సిన

తరువాయి 2లో..







## చర్చకు రమ్మంటే ఎందుకు రావట్లేదు?

- రఫేల్ అంశంపై ఎన్నోసార్లు సవాల్ విసిరా
- మోదీ, షా సిద్ధాంతాలు గాంధీ సిద్ధాంతాలకు పూర్తి వ్యతిరేకం
- కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ



దిల్లీ: ప్రధానమంత్రి నరేంద్రమోదీపై కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ మరోసారి విమర్శల వర్షం కురిపించారు. ప్రధాని మోదీ తొలిసారిగా నేడు మీడియా సమావేశంలో పాల్గొన్న విషయం తెలిసిందే. అదే సమయంలో రాహుల్ కూడా తన పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధానిపై విరుచుకుపడ్డారు.

మోదీ మీడియా సమావేశం గురించి ఎలాంటి

తరువాయి 2లో..



# ఇకపై మనది ఆదర్శజిల్లాగా మలుస్తాం

## జిల్లా కలెక్టర్ హరిజవహర్‌లాల్



విజయనగరం : ఏడాది కాలంలో జిల్లా అభివృద్ధిలో అగ్రగామిగా నిలిచిందని ఎన్నో అవార్డులు, రివార్డులు సొంతం చేసుకుందని, రానున్న కాలంలో జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి ఆదర్శజిల్లాగా తీర్చిద్దిందుకు పురోగమిస్తున్నామని జిల్లా కలెక్టర్ హరిజవహర్‌లాల్ స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టి ఏడాది కాలం పూర్తయిన సందర్భంగా శుక్రవారం కలక్టరేట్ సమావేశ మందిరంలో ప్త్రాఇకేయులతో మాట్లాడారు. ఏడాదిలో జరిగిన ప్రగతి, చేయవలసిన అభివృద్ధిని వివరించారు. జిల్లా ప్రశాంతతకు ప్రతిరూపంగా నిలుస్తుందని, ప్రజలు శాంతికాములకులని అన్నారు.

ఏడాది కాలంలో మూడు జాతీయ అవార్డులు సొంతం చేసుకోవడం గర్వకారణ మన్నారు. అధికారుల కఠోర దీక్ష, సమైఖ్య భావన దానికి కారణమన్నారు. శ్రీపైడితల్లమ్మ పండఉగకు రాష్ట్ర పండుగగా గుర్తింపురావడం, జిల్లా కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు, టెన్త్‌లో నాలుగస్థానం సాధించడం, సాధారణ ఎన్నికల్లో అత్యధికశాతం పోలింగ్, సాలూరులో 100 పడకల ఆసుపత్రి అనుమతికి ఏర్పాటు, గిరిజన ప్రాంతాల్లో గర్భిణీలకు వసతి గృహాలు ఏర్పాటు, వైద్య కళాశాల, ఎయిర్పఓర్ట్ అభివృద్ధి మచ్చు తునకలని వివరించారు. పెట్టుబడిలేని సహజసిద్ధి వ్యవసాయం చేపట్టి అధిక దిగుబడి సాధన ద్వారా రైతుల జీవన ప్రమాణాలు మెరుగుపరుసున్నామన్నారు. టూరిజం అభివృద్ధి పరిచి ఉపాధి అవకాశాలు కల్పనకు కృషిచేస్తామన్నారు. స్మార్ట్ సిటీగా రూపొందిస్తామని భరోసా ఇచ్చారు. పట్టణంలో పెద్దచెరువు శుద్ధిచేసి ప్రజల చిరకాల కోరిక తీరుస్తామన్నారు. రానున్న కాలంలో త్రాగునీరు అందివ్వడం, విద్య, వైద్య వ్యవసాయరంగాల్లో పురోగతి సాధిస్తామని ధీమావ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ సానుకూల దృక్ఫధంతో ఆలోచన చేసి వెనుకబడిన జిల్లాఅనే పేరును తొలగించి అభివృద్ధిచెందిన జిల్లాగా పేరుపొందేందుకు అలుపెరుగని శ్రామికునిలా పసిచేస్తానని స్పష్టచేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్‌నుజిల్లా అధికారులు ఘనంగా సన్మానించారు.ఈ సమావేశంలో జె.సి.-2 జె.సీతారామారావు, డిఆర్‌ఓ జె.వెంకట రావు, సిఇఓ జె.విజయలక్ష్మి, డిఎంహెచ్ఓ డా.కె.విజయలక్ష్మి, సోషల్ వెల్ఫేర్ ఏ.డి. కె.సునీల్‌రాజ్‌కుమార్, వెలర్నటీ వాఖ జె.డి నర్సింహం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధి అవకాశం.. గిరిజన ఉత్పత్తుల విక్రయ కేంద్రం : కలెక్టర్

విజయనగరం : గిరిజన రైతులు, యువత ఉపాధి అవకావాలు మెరుగుపడేందు కుసహజసిద్ధ గిరిజ ఉత్పత్తుల విక్రయ కేంద్రం ఉపకరిస్తుందని జిల్లా కలెక్టర్ హరిజవహర్‌లాల్ అన్నారు. శుక్రవారం కలక్టరేట్ ఆవరణలో వివాక, పార్వతీపురం, గిరిజన సహకార సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నెలకొల్పిన గిరిజన ఉత్పత్తుల విక్రయ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ప్రజల వినియోగం ద్వారా ఉత్పత్తి తయారీదారులైన అయిన రైతులకు, గిరిజ యువతకు ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. ఈ కేంద్రాన్ని 20 రోజుల్లో శాశ్వత కేంద్రంగా తీర్చిదిద్దుతామన్నారు. ఉత్పత్తుల ప్రచారంలో కీలక పాత్ర పోషించిన జిసిసి ఎం.డి బాబూరావు, ఇతర సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జె.సి-2 సీతారామారావు, డిఆర్‌ఓ వెంకటరావు, సిఇఓ జె.విజయలక్ష్మి,జిసిఇ అధికారులు మహేంద్రకుమార్, భాస్కర్, నరసింహులు వివిధ వాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఉద్యమంగా కొనసాగుతున్న పెద్దచెరువు శుద్ధిసేవ

విజయనగరం : పెద్దచెరువు శుద్ధిసేవను జిల్లా కలెక్టర్ డా.ఎం.హరిజవహర్‌లాల్ మహాసం కల్పంతో పట్టుసడలకుండా కొనసాగిస్తున్నారు. మన చెరువును మనమే భాగుచేసుకుందామని జిల్లా కలెక్టర్ పిలుపుమేరకు శుక్రవారం వివిధ కులసంఘాలకు చెందిన ప్రతినిధులు పెద్ద చెరువులో ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలను తొలగించారు. పురపాలక సంఘం సమకూర్చిన కొంకులు, కత్తులు, చెత్తసేకరణ కవర్లు, డబ్బాలు పట్టుకొని కులసంఘాల ప్రతినిధులు అకుంఠిత దీక్షతో చెత్త సేకరణకు పూనుకున్నారు. తొలగించిన వ్యర్థాలను పురపాలక సంఘానికి చెందిన ట్రాక్టర్లు, టిప్పర్లు సహాయంతో డంపింగ్ యార్డుకు తరలించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతీఒక్కరికి జిల్లా కలెక్టర్ ఎం.హరిజవహర్‌లాల్ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ ఎస్.ఎస్.వర్మ, బిసి కార్పొరేషన్ ఇడి నాగరాణి, మున్సిపల్ ఇంజనీర్ మత్స్యరాజు, డిఇ వంశీ, ఎంహెచ్ఓ డా.రత్నదీపక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న గణబాబు




ములగాడ: హిందూ ముస్లిం భాయిభాయి అంటూ శ్రీహరిపురం మసీదులో పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గణబాబు శుక్ర వారం ముస్లిం సోదరులతో కలిసి రంజాన్ ఉపవాసాలులో భాగంగా సాయంత్రం ముస్లిం సోదరులతో కలిసి నమద్ చేసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ ఈరోజు ముస్లిం సోదరులు అందరితో ఇఫ్తార్ భోజనం చేయడం చాలా ఆనందంగా ఉందని మన అందరం కలిసికట్టుగా ఉంటే ఏదైనా సాధించవచ్చని ఆయన అన్నారు.

ఎంత చక్కని అవకాశం ఇచ్చిన ముస్లిం సోద రులు అందరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆంధ్రాఊటీలో నోరూరించే లిచీ



అరకులోయ : ఆంధ్రాఊటీ అరకు లోయలో లిచీ పండ్లు అందరినీ నోరూరిస్తున్నాయి. విశాఖ మన్యంలోఅంతంత మాత్రం గానే లిచీ చెట్లు ఉన్నాయి. అరకు లోయ మండలం లోనూ అక్కడక్కడ ఔత్సాహిక రైతులు వీటిని సాగు చేస్తున్నారు. ప్రస్తుతం లిచీ పండ్లు పక్వానికి రావడంతో విక్రయాలు ప్రారంభించారు. మండలంలోని గద్యగుడ సమీ పంలో కేజీ రూ. 100 చొప్పున వీటిని విక్ర యిస్తున్నారు.

వీటిని కొనుగోలు చేసేందుకు పర్యాటకులు, స్థానికులు ఆసక్తి కనబరు స్తున్నారు.

# బెస్ట్ అవైటబుల్ స్కూల్స్ పథకం

విజయనగరం : సాంఘీక సంక్షేమ శాఖద్వారా అర్హులైన ఎస్సీ విద్యార్థులకు బెస్ట్ అవైలబుల్ స్కూల్ సథకం ద్వారా 1వ తరగతి , 5వ తరగతి ప్రవేశాలు కల్పించేందుకు మార్గదరశకత్వాలు విడుదల అయ్యాయని సోషల్ వెల్ఫేర్ ఏ.డి. కె.సునీల్‌రాజ్‌కుమార్ తెలిపారు. ఈ నెల 17వ తేదీ నుండి 25వ తేదీ లోగా దరకాస్తులు పొందవచ్చని తెలియజేశారు. 1వ తరగతికి దరఖాస్తులు చేసుకున్న విద్యార్థులకు లాటరీ ద్వారా ఎంపిక జరిగిగి ప్రవేశం కల్పిస్తామన్నారు. విద్యర్థులు విజయనగరం జిల్లా వారై ఉండాలని , 5 ఏళ్ళ నుండి 6 ఏళ్ళ వయస్సు కల్గి ఉండాలని జనన ధృవపత్రం మీ-సేవ ద్వారా పొందిన కుల ధృవీకరణ, ఆదాయ పత్రం అలాగే తెలుపురంగు రేషన్ కార్డు ఉండాలని తెలిపారు. తల్లిదండ్రుల వార్షిక ఆదాయం 65,000 రూ.లు మరియు అర్బన్‌ప్రాంతాల వారికి 75 వేల రూపాయలు ఆదార్‌కార్డు ఉండాలన్నారు. 5వ తరగతికి ప్రవేశం కోరే వారు 29వ తేదీన నిర్వహించే ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపిక అవుతారని తెలిపారు. ఆంగ్లం, తెలుగు భాషల్లో జరిగే ఈ పరీక్షలు స్థానిక సెయింట్ జోసెఫ్ ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో (కంటోన్మెంట్..విజయనగరం) , అలాగే జనహిత ఇంగ్లీష్‌మీడియం స్కూల్ (నర్షిపురం , పార్వతీపురం) నందు జరుగుతాయని పేర్కొన్నారు. 5వ తరగతికి విద్యార్థులు 4వ తరగతి ఉత్తీర్ణులై ండాలని, మార్కులజాబితా, స్టడీసర్టిఫికెట్, ఆధార్‌కార్డు, మీసేవ ద్వారా పొందిన కుల, నివాస పత్రాలు ఆదాయ ధృవీకరణ, తెలుపురంగు రేషన్ కార్డు కలిగి ఉండాలన్నారు. ఇతర వివరాలకు సదరు కార్యాలయంలో సంప్రదించవచ్చని దరఖాస్తులు https://jnanabhumi.ap.gov.in వెబ్‌సెట్‌లో పొందవచ్చు.

# క్షయరహిత జిల్లాగా మారుద్దాం : జిల్లా కలెక్టర్



విజయనగరం : క్షయరహిత జిల్లాగా తీరికచదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.హరిజవహర్‌లాల్ కోరారు. శుక్రవారం కలక్టరేట్ భవన్‌లో క్షయనివారణ దినోత్సవ సందర్భంగా జరిగిన ససమావేశంలో ఆయన మాట్లాడుతూ వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా కృసి చేయాలని హితవు పలికారు. క్షయ నిర్మూలన పోష్టర్‌ను విడుదల చేశారు.వ్యాధిపట్ల ప్రల్లో అవగాహన కల్పించాలని సూచించారు. అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని వాటిని వ్యాధిగ్రస్థులు వినియో గించుకుని సకాలంలో కోలుకోవాలని కాంక్షించారు. సమావేశంలో జె.సి.-2 జె.సీతారామారావు, డిఆర్‌ఓ జె.వెంకటరావు, సిఇఓ జె.విజయలక్ష్మి, డిఎంహెచ్ఓ డా.కె.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### శ్రీక్షేత్రమ్‌లో

# ధైర్యలక్ష్మీకి ప్రత్యేక పూజలు


విజయనగరం: ప్రముఖ భారతీయ తత్త్వదర్శన కేంద్రం శ్రీక్షేత్రమ్‌లో కొలువై యున్న అష్టలక్ష్మీ సమేత ఐశ్వర్య వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శుక్రవారం ఉదయం ధైర్యలక్ష్మీకి ప్రత్యేక పూజలు గావించారు. దేవాలయం అర్చకులుభద్రం విద్యాసాగర్ ఆచార్యుల ఆధ్వర్యంలో వేదమంత్రాల నడుమ ధైర్యలక్ష్మీకి స్నపనము, పంచామృత అభిషేకాలు, అర్చన గావించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం ధర్మకర్త దుర్గాబాలాజీ, ఉమాదేవి దంపతులు, నీరజ,శ్రీను, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# 17 నుంచి దివ్యాంగుల స్లాట్ బుకింగ్

విజయనగరం :జిల్లాలో దివ్యాంగులు సదరం దృవీకరణ పత్రాలు పొందేందుకు స్లాట్ బుకింగుకు సంబంధించి దివ్యాం గులు వారి ఆధార్కఆర్డు సహాయంతో ప్రజాసాధికారి సర్వేతో సంబంధం లేకుండా ఓటిపిసి (మొబైల్ వన్‌టైమ్ పాస్‌పోర్ట్) అనుసరించి సదరం పోర్టల్‌లో ఈనెల 17వ తుదీనుండి అందుబాటులో ఉంటాయని జిల్లా ఆసుపత్రి సేవల సమన్వయ అధికారి కె.గౌరి రాజేశ్వరి తెలిపారు. జిల్లాఓ ఉన్న మీసేవ కేంద్రాల్లో స్లాట్స్ బుక్ చేసుకోవాలన్నారు.

### మేడ ఒబ్బంగి సమీపంలో

# ఏనుగులు సంచారం



సీతంపేట : సీతంపేట మండలం మేడఒబ్బంగి సమీపంలోని అటవీ ప్రాంతంలో ఏనుగుల గుంపు సంచరిస్తుంది. కొండపైన తిరిగే నాలుగు ఏనుగుల గుంపు అప్పుడప్పుడు రహదారులు దాటుతుండడం, గ్రామాలకు సమీపంలో రావడంతో గిరిజనులు భయాందోళనకు గురవుతున్నారు. ఏనుగుల వల్ల ఎలాంటి హాని జరుగుతుందోనని వారు ఆవేదన చెందుతున్నారు. ఏనుగుల గుంపునకు భయపడి కొండపోడుకు, జీడితోటలకు వెళ్లలేక పోతున్నామని గిరిజనులు వాపోతున్నారు. ఏనుగులు సంచరిస్తున్న ప్రాంతంలో సిబ్బందితో పర్యటించి పరిస్థితి సమీక్షిస్తూ స్థానికులను అప్రమత్తం చేస్తున్నట్లు అటవీశాఖ బీట్ అధికారి దాలినాయుడు తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

## ముగిసిన ప్రచార పర్వం

విడుదలయ్యే ఫలితాలపైనే ఉంది. ఈ దఫా లోక్‌సభ ఎన్నికలను ఏడు దశల్లో పోలింగ్ ఏర్పాటు చేశారు. ఏడో (చివరి) విడుత లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి శుక్రవారం సాయంత్రంతో తెరపడింది. పశ్చిమ బెంగాల్‌లో మాత్రం హింసాత్మక ఘటనల నేపథ్యంలో ఒక రోజు ముందే గురువారమే ప్రచారం ముగిసింది.

ఇక ఎనిమిది రాష్ట్రాల్లోని 59 నియోజకవర్గాలకు చివరి విడతలో భాగంగా ఆదివారం (మే 19) పోలింగ్ జరుగనుంది. ఉత్తర ప్రదేశ్‌లో 13, పంజాబ్‌లో 13, పశ్చిమ బెంగాల్‌లో 9, బీహార్‌లో 8, మధ్యప్రదేశ్‌లో 8, హిమాచల్‌ప్రదేశ్‌లో 4, జార్ఖండ్‌లో 3, చండీగఢ్‌లో ఒక స్థానానికి ఈ విడుతలో ఎన్నికలు జరుగనున్నాయి.

ప్రధాని నరేంద్ర మోదీ (వారణాసి)తో పాటు కేంద్రమంత్రి రవిశంకర్ ప్రసాద్, కాంగ్రెస్ నేత శత్రుఘ్న సిన్హా (పాట్నా సాహిబ్), బాలీవుడ్ నటుడు సన్నీ డియోల్, పంజాబ్ కాంగ్రెస్ చీఫ్ సునీల్ జాకఢ్ (గురుదాస్‌పూర్), అకాలీదళ్ అధినేత సుఖ్‌బీర్‌సింగ్ బాదల్ (ఫిరోజ్‌పూర్) తదితరులు ఈ విడతలో ఎన్నికల బరిలో ఉన్నారు.

చివరి నిమిషం వరకు హోరాహోరీ..

అధికార, ప్రతిపక్షాలు చివరి నిమిషం వరకు హోరాహోరీగా ప్రచారం నిర్వహించాయి. బీజేపీ జాతీయాధ్యక్షుడు అమిత్ షాతో కలిసి ప్రధాని మోదీ ఢిల్లీలో ప్రెస్ మీట్ నిర్వహించారు. అటు కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ కూడా చివరి గంటలో ప్రెస్ మీట్ నిర్వహించి మోదీ సర్కార్‌పై విమర్శల వర్షం కురిపించారు.

మహాత్మా గాంధీని హత్య చేసిన నాథూరామ్ గాడ్సే నిజమైన దేశభక్తుడంటూ భోపాల్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి సాధ్వి ప్రజ్ఞాసింగ్ ఠాకూర్ చేసిన వ్యాఖ్యలు శుక్రవారం మరింత దుమారం రేపాయి. దీనిపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తడంతో ఆమె క్షమాపణలు చెప్పారు. ఆమెపై చర్యలు తీసుకుంటామని ప్రధాని మోదీ కూడా చెప్పారు. అటు హిందూ తీవ్రవాద వ్యాఖ్యల అంశంలో కమల్ హాసన్‌పై దాడి కొనసాగుతోంది.

## ఏకపక్ష నిర్ణయం సరికాదు

తొమ్మిది కేంద్రాల్లో రీపోలింగ్ నిర్వహించాలంటూ గతంలో తామిచ్చిన ఫిర్యాదును ఈసీ పట్టించుకోలేదని ఆరోపించారు. భేటీ అనంతరం చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ.. ఈ ఎన్నికల్లో కేంద్ర ఎన్నికల సంఘం తీసుకుంటున్న చర్యలు ఏకపక్షంగా, వివాదాస్పదంగా ఉన్నాయని మండిపడ్డారు. ప్రభుత్వానికి అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈసీ పని తీరుకు వ్యతిరేకంగా నిరసన తెలపాల్సి రావడం చాలా దురదృష్టకరమని సీఎం వ్యాఖ్యానించారు.

ఏపీలో ఎన్నికలు జరిగిన 34 రోజుల తర్వాత రీపోలింగ్‌కు ఆదేశాలు ఎలా జారీ చేస్తారని నిలదీసినట్టు సీఎం మీడియాకు వివరించారు. సాధారణంగా ఎన్నికలు జరిగిన మరుసటి రోజు రిటర్నింగ్ అధికారి ఇచ్చిన నివేదిక ఆధారంగా రీపోలింగ్ జరుపుతారని.. కానీ సుమారు నెల రోజులు దాటినప్పటికీ ఏపీలో వైకాపా ఫిర్యాదు మేరకు ఐదు పోలింగ్ కేంద్రాల్లో రీపోలింగ్‌కు ఎలా నిర్ణయం తీసుకున్నారని ప్రశ్నించారు. మోదీ, అమిత్‌షా చెప్పిన ప్రకారమే ఈసీ నడుచుకుంటోందన్నారు. 24 ఏళ్లుగా తాను తెదేపా అధ్యక్షుడిగా ఉన్నానని, జాతీయ రాజకీయాలను చూశానన్న ఆయన ఈ విధమైన ఎన్నికల సంఘాన్ని మాత్రం ఎప్పుడూ చూడలేదని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీ వైకాపా ఫారం -7 పత్రాలు ఇష్టానుసారంగా దాఖలు చేస్తే నిందితుల ఐపీ అడ్రస్‌లు ఇవ్వాలని కోరినా ఇప్పటికీ స్పందించలేదని మండిపడ్డారు. జాతిపిత మహాత్మా గాంధీని అవమానపరించేలా భోపాల్ లోక్‌సభ భాజపా అభ్యర్థి ప్రజ్ఞాసింగ్ ఠాకూర్ వ్యాఖ్యలు చేస్తే ఆమెపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. ఎవరైనా ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే ఈసీ చర్యలు తీసుకోవాలన్నారు.

## ఏపీ ఎడ్‌సెట్ ఫలితాలు విడుదల

విడుదల చేశారు. సోషల్‌లో నాగసుజాత, ఫిజికల్ సైన్సులో సాయిచంద్రిక, మ్యాథ్స్‌లో పి.పల్లవి, ఆంగ్లంలో హరికుమార్, బయాలజీలో మణితేజ మొదటి ర్యాంకు సాధించారు. జులై మొదటి వారంలో కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు.

## ఓటమి భయంతో దిగజారుడు ప్రసంగాలు

జరిపితే టీడీపీకీ భయమెందుకు. రీపోలింగ్ వల్ల ఏదో గందరగోళం జరుగుతుందని అనవసరపు ఆరోపణలు చేస్తున్నారు. చంద్రబాబుకు ఈవీఎంలపై, వీవీప్యాట్లపై, ప్రజాస్వామ్యంపై, ఎన్నికలపై, ప్రజలపై విశ్వాసం లేదు.అలా విశ్వాసం లేని వారు రాజకీయాలలో పనికిరారు. ఆయనకు ఎవరిపై దేనిపై విశ్వాసం ఉందో చెప్పమనండి' అని అన్నారు.

## చర్చకు రమ్మంటే ఎందుకు రావట్లేదు?

ముందస్తు సమాచారం లేదు. రఫేల్ అంశంపై చర్చకు రావాలని ఆయనకు నేను ఎన్నోసార్లు సవాల్ విసిరాను. కానీ దానికి ఆయన ఎన్నడూ స్పందించలేదు. నాతో చర్చకు మోదీ ఎందుకు సిద్ధంగా లేరని నేను అడుగుతున్నా. ఇప్పుడు ఆయన ప్రెస్‌మీట్‌లో ఉన్నారుగా.. దీనికి సమాధానం చెప్పండి. ఇక మీడియా వాళ్లు కూడా నన్ను కఠినమైన ప్రశ్నలు అడుగుతూ.. మోదీని మాత్రం దుస్తులు, మామిడి పండ్ల గురించి ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ కంటే మోదీ, భాజపా వద్ద చాలా రెట్లు డబ్బు ఎక్కువగా ఉంది. కానీ మా దగ్గర నిజం మాత్రమే ఉంది. ఆ నిజమే గెలుస్తుంది అని రాహుల్ అన్నారు. తాజా ఎన్నికల్లో ఈసీ పారదర్శకంగా వ్యవహరిస్తోందని, మోదీ షెడ్యూల్ ప్రకారమే ఉత్తర్వులు ఇస్తోందని రాహుల్ దుయ్యబట్టారు. మోదీ, షా సిద్ధాంతాలు గాంధీ సిద్ధాంతాలకు పూర్తి వ్యతిరేకమన్నారు. ప్రజల దృష్టి మరల్చడానికి మోదీ మరోసారి ప్రయత్నిస్తున్నారని, అయితే అది జరగదని ఎద్దేవాచేశారు.

## ప్రణాళిక ప్రకారం జరగాల్సిన పనులు ఎందుకు ఆలస్యమౌతున్నాయి?

పనులు ఎందుకు ఆలస్యంగా జరుగుతున్నాయని ప్రాజెక్టు అధికారుల్ని ప్రశ్నించారు. వారిపని తీరుపై ఆగ్రహం వ్యక్తంచేశారు. సకాలంలో పనులు పూర్తి చేయకపోతే చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. హెలికాప్టర్ ద్వారా మణుగూరు చేరుకున్న స్మితా సబర్వాల్ పోలీసు బందోబస్తు మధ్య అశ్వాపురం చేరుకున్నారు.

## కల్వర్టు ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు

నుంచి చెన్నూరుకు వెళ్తోంది. ఈ క్రమంలో సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం సమీపంలో ద్విచక్ర వాహనాన్ని ఓవర్ టేక్ చేస్తుండగా.. ప్రమాదవశాత్తు అదుపు తప్పి ఎదురుగా ఉన్న కల్వర్టును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో 25 మంది గాయపడగా.. ఐదుగురి పరిస్థితి విషమంగా ఉంది. ఈ ప్రమాదంలో బస్సు కండక్టర్ ఆశన్న తీవ్రంగా గాయపడ్డాడు. క్షతగాత్రులను 108 ద్వారా వైద్యం కోసం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గురైన బస్సు డ్రైవర్ పరారీలో ఉన్నట్టు సమాచారం. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని ప్రమాద వివరాలు సేకరిస్తున్నారు.

# 19 చోట్ల రీపోలింగ్‌కు తెదేపా డిమాండ్

అమరావతి: రాష్ట్రవ్యాప్తంగా ఏడు నియోజకవర్గాల్లోని 19 చోట్ల రీపోలింగ్ నిర్వహించాలని డిమాండ్ చేస్తూ తెలుగుదేశం పార్టీ నేతలు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎల్వీ సుబ్రమణ్యానికి వినతిపత్రం అందజేశారు. సచివాలయంలో మంత్రులు దేవినేని, కొల్లు రవీంద్ర, జవహర్, నక్కా ఆనంద్ బాబు, తెదేపా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తమ విజ్ఞాపన పత్రాన్ని కూడా సీఈసీకి పంపుతూ రీపోలింగ్‌కు సిఫార్సు చేయాలని సీఎస్‌ను డిమాండ్ చేశారు. ఏడు నియోజకవర్గాల పరిధిలో 19 చోట్ల రీపోలింగ్ కోసం గతంలోనే ఈసీఐని కోరినట్టు మంత్రి నక్కా ఆనందబాబు వెల్లడించారు. వైకాపా చేస్తున్న ఫిర్యాదులపై ఆగమేఘాలపై స్పందిస్తున్న ఈసీ.. తాము ఇచ్చిన ఫిర్యాదులను మాత్రం బుట్టదాఖలు చేస్తోందని ఆరోపించారు. ముందుగానే ఈసీతో మాట్లాడుకుని సీఎస్‌కు వైకాపా ఫిర్యాదు చేస్తున్నట్టు కనిపిస్తోందని అనుమానం వ్యక్తంచేశారు. దశలవారీగా రీపోలింగ్ జరిపిన దాఖలాలు ఎక్కడా లేవని మంత్రి వ్యాఖ్యానించారు. తమ విజ్ఞప్తిని సైతం సీఈసీకి పంపాలని సీఎస్‌ను కోరినట్టు మంత్రి చెప్పారు.

తెదేపా రీపోలింగ్‌కు డిమాండ్ చేసిన స్థానాలివే..

నరసరావుపేట నియోజకవర్గంలోని ఉప్పలపాడులో 214, 215 పోలింగ్ కేంద్రాల్లో రీపోలింగ్‌కు డిమాండ్ చేశారు. రాజంపేటలోని 78, 130, 131, 132 పోలింగ్ కేంద్రాల్లోనూ, కోడూరులో 21, 244, సత్యవేడులో 80, 81, జమ్మలమడుగులో 287, 288, సత్తెనపల్లిలోని 160, 161, 162 , చంద్రగిరిలో 310, 311, 323 పోలింగ్ కేంద్రాల్లో రీపోలింగ్ నిర్వహించాలని తెదేపా నేతలు డిమాండ్ చేశారు.

# విజయభాను సంపాదకీయం

## డబ్ల్యుటీవో నిబంధనలు

ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటీవో)ను నిర్వీర్యం చేస్తూనే, మరోవైపు సంస్కరణల పేరిట అదే వేదిక ద్వారా ఆధిపత్యాన్ని ప్రదర్శించాలని చూస్తున్న బడా దేశాల ప్రయత్నాలను తిప్పికొట్టడానికి వర్ధమాన, బడుగు దేశాలు ఢిల్లీ వేదికగా పిలుపు ఇవ్వడం అభినందనీయం. మొత్తం సమావేశంలో పాల్గొన్న 23 దేశాలలో 17 దేశాలు పదమూడు అంశాలతో కూడిన ఢిల్లీ డిక్లరేషన్‌ను ప్రకటించాయి. డబ్ల్యుటీవో అపిలేట్ సంస్థలో ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశాయి. డబ్ల్యుటీవో యంత్రాంగాన్ని పటిష్టపరుచాలని, వర్ధమాన, బడుగు దేశాల ప్రయోజనాలను సంఘటితంగా కాపాడుకోవాలని తీర్మానించాయి. డబ్ల్యుటీవోలో నెలకొల్పినప్పుడు వర్ధమాన, బడుగు దేశాలకు హామీ ఇచ్చినట్టుగా స్పెషల్, డిఫెరెన్షియల్ ట్రీట్‌మెంట్ (ఎస్‌అండ్‌డీటీ) ప్రయోజనాన్ని కొనసాగించాలని కూడా కోరాయి. వర్ధమాన దేశాలలోని రైతుల ప్రయోజనాలను కాపాడుకోవాలని కూడా నిర్ణయించాయి. అమెరికా, చైనా వాణిజ్య ఆంక్షలు విధించుకుంటూ తగువు పడుతున్నాయి. పెద్ద దేశాలు ఏకపక్షం గా వ్యవహరిస్తూ డబ్ల్యుటీవో నిబంధనలను కాలరాస్తున్నాయి. అమెరికా పెత్తనమైతే మితిమీరిపోయింది. ప్రపంచ వాణిజ్య సంస్థను ఏర్పాటు చేయడానికి ముందు అభివృద్ధి చెందిన దేశాలు వర్ధమాన, బడుగు దేశాలకు అనేక హామీలు ఇచ్చాయి. అనేక విధాలుగా ఒప్పించి డబ్ల్యుటీవోలో చేర్పించాయి. కానీ డబ్ల్యుటీవోలో చేరిన తరువాత పరిస్థితి మారిపోయింది. బలహీనదేశాలు ఈ నియమాలను ఉల్లంఘించలేకపోతున్నాయి. పెద్ద దేశాలు డబ్ల్యుటీవో నిబంధనలను పట్టించుకోకుండా ఏకపక్షంగా ఆంక్షలు విధిస్తూ బెదిరిస్తున్నాయి. డబ్ల్యుటీవో వేదికగా అభివృద్ధి చెందిన దేశాలు ప్రత్యేకించి అమెరికా దౌర్జన్యాలను ఎదుర్కోవాలంటే వర్ధమాన, బడుగు దేశాలన్నీ కలిసికట్టుగా వ్యవహరించాలె. ఇందుకోసం గత ఏడాది మార్చిలో భారత్ డబ్ల్యుటీవో మంత్రుల స్థాయి ఇష్టాగోష్ఠిని ఏర్పాటు చేసింది. ఈ సమావేశానికి యాభై దేశాల ప్రతినిధులు హాజరయ్యారు. ఇందులో వర్ధమాన దేశాలతో పాటు అభివృద్ధి చెందిన దేశాల వారు కూడా ఉన్నారు. అన్నిదేశాలు నియమ నిబంధనల ప్రకారం నడుచుకోవాలనేదే ఈ సమావేశ లక్ష్యం. ఈ సమావేశానికి తగిన స్పందన రావడంతో, మళ్ళా ఈ నెల 13, 14 తేదీలలో డబ్ల్యుటీవో సభ్య దేశాల సమావేశాన్ని ఏర్పాటు చేసి ఢిల్లీ డిక్లరేషన్‌ను విడుదలకు ప్రేరకంగా మారింది. ఇప్పుడు డబ్ల్యుటీవోలో సంస్కరణలు జరుపాలంటూ, మొదట్లో వర్ధమాన, బడుగు దేశాలకు ఇచ్చిన హామీలను రద్దు చేయాలని ప్రయత్నిస్తున్నాయి. డబ్ల్యుటీవోలో వర్ధమాన దేశాలను పలు సమస్యలు వేధిస్తున్నాయి. డబ్ల్యుటీవోలో మొదట వ్యవసాయం, మార్కెట్ అందుబాటు, సేవల రంగాలపైనే సంప్రతింపులు జరిగాయి. కానీ ఈ మధ్యకాలంలో బడా దేశాలు తమ కార్పొరేట్ సంస్థలకు అవసరమైన ఈ కామర్స్ వంటి కొత్త అంశాలను కొత్తగా తెరమీదికి తెచ్చాయి. డబ్ల్యుటీవోలో ఆమోదం పొందాలంటే అన్నిదేశాల మధ్య ఏకాభిప్రాయం ఉండాలె. కానీ అమెరికా, ఈయూ, జపాన్ దేశాలు తమలో తామే ఒప్పం దం కుదుర్చుకుని డబ్ల్యుటీవో దేశాలపై రుద్దుతున్నాయి. బహుళపక్ష చర్చలకు (మల్టీలాటెరల్) భిన్నంగా ఇట్లా పరిమిత సంఖ్యలో దేశాలు ఒప్పందాలు కుదుర్చుకోవడానికి ప్లూరిలాటెరల్స్ అంటున్నారు. డిజిటల్ ఆర్థికవ్యవస్థలో అమెరికా సాంకేతిక సంస్థల ఆధిపత్యం ఉన్నది. గూగుల్, ఫేస్‌బుక్ వంటి డేటా, సర్వీసుల సంస్థలున్నా యి. అమెజా న్ వస్తు అమ్మకాలు సాగిస్తున్నది. చైనా మొదట గూగుల్, ఫేస్‌బుక్‌లను అనుమతించలేదు. అమెజాన్‌కు చుక్కలు చూపించింది. బైదు, టెన్సెంట్ వంటి సంస్థలను వృద్ధి చేసింది. సైబర్ చట్టాలను కఠినం చేసింది. తమ అనుకూల పరిస్థితులు సృష్టించుకున్న తరువాత ప్లూరిలాటెరల్ చర్చలకు దిగింది. తమ సంస్థలకు ప్రవేశం కల్పించాలనే షరతు పెట్టింది. ఇప్పటికీ గూగుల్, ఫేస్‌బుక్‌ల ఆటలు సాగనీయడం లేదు. కానీ మిగతా వర్ధమాన దేశాలకు ఈ రంగంలో బేరసారా లు సాగించడానికి తమకంటూ సంస్థలు లేవు. భారత్ వంటి దేశాలకు కొంత కాలం వెసులుబాటు అవసరం. కానీ పెద్ద దేశాలు తొందరపెట్టి తమ విధానాలను రుద్దడానికి ప్రయత్నిస్తున్నాయి. వర్ధమాన, బడుగు దేశాలు మేధో హక్కులకు అంగీకరించినందుకు బదులుగా కొన్ని వెసులుబాట్లు ఇవ్వడానికి పెద్ద దేశాలు అంగీకరించాయి. వ్యవసాయ రంగానికి, ఎగుమతులకు సబ్సిడీలు ఇవ్వడం ఇందులో భాగమే. డబ్ల్యుటీవో నిబంధనలు వెంటనే వర్తించకుండా రక్షణలున్నాయి. కానీ ఇప్పుడు భారత్ వంటి దేశాలకు ఆ వెసులుబాట్లను రద్దు చేయాలని అమెరికా అంటున్నది.

## పారిశ్రామిక ప్రాంతంలో కోతులు హల్‌చల్

సింధియా: పారిశ్రామిక ప్రాంతం జీవీయంసీ 46వ వార్డు గుల్లలపాలెంలో కోతులు హల్‌చల్ చేసాయి. శుక్రవారం మధ్యాహ్నం ఒక్కసారి ఇంట్లోకి చొరబడడంతో స్థానికుల అందోళనకు గురైయ్యారు. అటుగా వెళుతున్న వాహనదారులపై, పాదచారులపై ఎగబడడం, దొరికి వస్తువులను చింపడం చేయడంతో స్థానికులు ఆందోళనకు గురైయ్యారు. దీంతో వాటిన తరమే ప్రయత్నం చేసారు, అయితే ఒక్కసారిగా ఆవి ఆగ్రహంగా చూడడంతో స్థానికులు భయంతో పరుగులుతీసారు. సమీపాన హెచ్‌పిసియల్ సంస్థకు సంబంధించిన కొండ ప్రాంతం ఉండడంవలన ఇవి అక్కడినుంచి వచ్చివుంటాయని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేసారు. సుమారు గంటవరకు హల్‌చల్ చేసిన కోతులు అవిఅంతటవే వెళ్ళిపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.


వీధిలలో తిరుగుతున్న కోతులు

## పెళ్ళికి హాజరైన ఏపీ అసెంబ్లీ స్పీకర్ కోడెల శివప్రసాద్



గాజువాక: నియోజకవర్గంలో గాజువాక ప్రాంతానికి చెందిన చార్టర్డ్ ఎకౌంటెంట్ నిరంజన్ కుమారుడి పెళ్ళి కార్యక్రమానికి ఏపీ అసెంబ్లీ స్పీకర్ కొడెలశివప్రసాద్ హాజరైయ్యారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని వధూవరులు రవి, బిందులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గాజువాక తెదేపా అసెంబ్లీ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు, మాజీ మేయర్ పులుసుజనార్దన్‌రావు, మాజీ కార్పొరేటర్ పల్లాశ్రీను, ప్రముఖ వ్యాపారి మాధురి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచకప్ తెచ్చేది ఆ ఇద్దరే : మైకెల్ హోల్డింగ్

న్యూఢిల్లీ : మరో 13 రోజుల్లో ఇంగ్లాండ్‌లో ప్రారంభం కానున్న ప్రపంచకప్ టోర్నీలో భాతర జట్టు కూడా టైటిల్ ఫేవరెట్‌గా బరిలో దిగనుంది. ఈ నేపథ్యంలో ఇంగ్లాండ్, ఆస్ట్రేలియాతో పాటు భారత్‌కు కూడా కప్పు గెలిచే అవకాశాలున్నాయని పలువురు విదేశీ క్రికెట్ దిగ్గజాలు సైతం అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా వెస్టిండీస్ మాజీ క్రికెట్ దిగ్గజం మైకెల్ హోల్డింగ్ కూడా ఆ జాబితాలో చేరిపోయాడు. ప్రస్తుత భారత జట్టుకు ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచే సత్తా ఉందన్నాడు. అయితే, జట్టు గెలవాలంటే ఇద్దరు ఆటగాళ్లు కీలకం అవుతారని పేర్కొన్నాడు.



టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లి, డెత్ ఓవర్ స్పెషలిస్ట్ జస్ప్రీత్ బుమ్రా.. ఈ ఇద్దరూ జట్టుకు ఎక్స్ ఫ్యాక్టర్లుగా ఉపయోగపడతారు. ప్రస్తుతం భారత జట్టులో ఉన్న క్రికెటర్లలో కోహ్లి, బుమ్రానే ఉత్తమ ఆటగాళ్లు. భారత్‌కు ప్రపంచకప్ తెచ్చిపెట్టే సత్తా వాళ్లిద్దరికి మాత్రమే ఉంది. ఇంగ్లాండ్ తన సొంత గడ్డపై ప్రపంచకప్ పోరులో దిగుతోంది. ఇటీవల వన్డేల్లోనూ ఇంగ్లాండ్ అద్భుతంగా ఆడుతోంది. జట్టు కూడా సమతూకంగా ఉంది. అయితే, ఇంగ్లాండ్‌కు సరైన జట్టేదైనా ఉందంటే అది కచ్చితంగా భారత జట్టే. ఈసారి ఇంగ్లాండ్ లేదా ఇండియా రెండింట్లో ఏ జట్టు గెలిచినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు అని హోల్డింగ్ పేర్కొన్నాడు.

1983 ప్రపంచకప్‌లో భారత్, వెస్టిండీస్ మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో మోహిందర్ అమర్నాథ్ బౌలింగ్‌లో చివరి బ్యాట్స్‌మెన్‌గా హోల్డింగ్ ఔటయ్యాడు. దీంతో విండీస్‌ను ఓడించిన భారత్ ప్రపంచ విజేతగా ఆవిర్భవించింది. కాగా మే 30 ప్రారంభం కానున్న మెగా టోర్నీలో భారత్ తన తొలి మ్యాచ్‌లో జూన్ 5న దక్షిణాఫ్రికాతో తలపడనుంది.

## ఈసీ ఒక్కో రాష్ట్రంలో ఒక్కోలా...: కంభంపాటి

దిల్లీ: ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలవనున్నారని తెదేపా సీనియర్ నేత కంభంపాటి రామ్మోహన్‌రావు తెలిపారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ...

చంద్రగిరి రీపోలింగ్ నిర్వహణపై తెదేపా అభ్యంతరాలకు ఈసీ నుంచి ఎలాంటి స్పందన రాలేదన్నారు.

ఎన్నికలసంఘం ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఏపీ, బెంగాల్ పరిణామాలపై ఈసీతో చంద్రబాబు చర్చిస్తారని వెల్లడించారు.

ఎన్డీయేలో లేని పక్షాలను కలిసి జాతీయ రాజకీయాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై సమాలోచనలు జరిపి, అందరినీ ఏకతాటిపైకి తెచ్చేందుకు చంద్రబాబు కృషి చేస్తారని చెప్పారు.

సమయాన్ని బట్టి ..రాహుల్‌గాంధీ, సోనియాగాంధీ, సీతారాం ఏచూరి, సురవరం సుధాకర్‌రెడ్డి, శరద్ పవార్,




అఖిలేష్ యాదవ్, మాయావతి సహా పలువురు ప్రముఖులను చంద్రబాబు కలుస్తారని తెలిపారు. జాతీయ రాజకీయాల్లో ప్రముఖ పాత్ర పోషించడం చంద్రబాబుకు కొత్త కాదని, ఏపీలో తెదేపా అధికారంలోకి రావడం ఖాయమని కంభంపాటి అన్నారు.

## కవి సమయం

### బొమ్మ

బొమ్మాలమ్మా బొమ్మలు
బలే బలే మంచి బొమ్మలు
తెరపై తోలు బొమ్మలు
ధరపై మట్టి బొమ్మలు
॥బొమ్మా॥

మమత కల్గి నడచుకో
మంచి బాట ఎంచుకో
ఇది స్థిరమని భ్రమపడకు
జగమే మాయని మరువకు
॥బొమ్మా॥

బ్రతుకంతా ఎంతో అనుకోకు
ఆవంతేనని గుర్తుంచుకో
హద్దునంటి విహరించితే
బ్రతుకంతా పూబటయే
॥బొమ్మ॥

... కవితా రచన
సి.హెచ్.గంగరాజు

## పంచాంగం

మాసం : వైశాఖ తిథి : పూర్ణిమ రా.2.47;
విశాఖ రా.2.43; ఉ.వ.8.38ల 10.13.

**మేషం** : మీ భావాలు, ఆలోచనలకు మంచి స్ఫూర్తి లభిస్తుంది. ఏ విషయంలోను ఒంటెద్దు పోగడ మంచిది కాదు. గృహోపకరణాలు, వాహనం అమర్చుకుంటారు.

**వృషభం** : ఒక కార్యం నిమిత్తం ఆకస్మికంగా ప్రయాణం చేస్తారు. చీటికి, మాటికి ఎదుటివారిపై అసహనం ప్రదర్శిస్తారు. హోటల్, క్యాటిరింగ్ పనివారలకు సదవకాశాలు లభిస్తాయి. ఒక వేడుకను ఘనంగా నిర్వహించటానికి యత్నాలు మొదలెడతారు. కొంత మంది మీ పలుకుబడి ద్వారా లబ్ధి పొందుతారు.

**మిథునం** : ఓర్పు, నేర్పుతో అనుకున్నది సాధిస్తారు. నూతన ప్రదేశాలు సందర్శనలు అనూకిలిస్తాయి. వృత్తుల వారు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవటం మంచిది. కోర్టు వ్యవహారాలు, భూ వివాదాలు పరిష్కార దిశగా సాగుతాయి. ఉద్యోగస్తులకు రావలసిన క్లయింలు, అలవెన్సులు ఆలస్యంగా అందుతాయి.

**కర్కాటకం:** బంధువుల రాకతో గృహంలో సందడి నెలకొంటుంది. ప్రేమ వ్యవహారాల్లో ఇబ్బందులను ఎదుర్కొంటారు. గతంలో పోల్చుకుంటే ప్రస్తుత ఆర్థికస్థితి కొంత మెరుగనిపిస్తుంది. వైద్య రంగాల వారికి గుర్తింపు, కీర్తి ప్రతిష్టలు లభిస్తాయి. ఆడిట్, అకౌంట్స్ రంగాల వారికి పని ఒత్తిడి, చికాకులు తప్పవు.

**సింహం:** స్త్రీలకు అలంకారాలు, విలాస వస్తువుల మీద మక్కువ పెరుగుతుంది. సంఘంలో మీ కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయి. దీర్ఘకాలిక సమస్యల శాశ్వత పరిష్కారానికి బాగా శ్రమిస్తారు. అకాల భోజనం, శారీరక శ్రమ వంటి ఇబ్బందులెదుర్కొంటారు. ఇసుక, క్వారీ కాంట్రాక్టర్లకు ప్రభుత్వాధికారుల నుంచి వేధింపుల తప్పవు.

**కన్య:** రాజకీయ నాయకులు సభ, సమావేశాల్లో పాల్గొంటారు. మనోధైర్యంతో యత్నాలు సాగించాల్సి ఉంటుంది. ఏజెంట్లు, బ్రోకర్లు, వృత్తుల వారికి సదవకాశాలు లభిస్తాయి. బంధుమిత్రుల నుంచి ఒత్తిడి, మొహమ్మాటాలు ఎదుర్కొంటారు. ప్రముఖ ఆలయాల్లో దైవదర్శనాలు అతికష్టం మీద అనుకూలిస్తాయి.

**తుల:** ఒక స్థిరాస్తి విక్రయించాలనే ఆలోచన స్ఫురిస్తుంది. ధనవ్యయం అధికంగా ఉంటుంది. మార్కెట్ రంగాల వారు టార్కెట్లను సునా యాసంగా పూర్తి చేస్తారు. క్యాటరింగ్ పనివారలకు సదవకాశాలు లభిస్తాయి. కోర్టు వ్యవహారాలలో ప్లీడర్లకు చికాకులు అధికమవుతాయి. చిట్స్, ఫైనాన్సు వ్యాపారులకు ఖాతాదారులతో సమస్యలు తప్పవు.

**వృశ్చికం:** ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఒత్తిడి అధికం. ఆర్థిక లావాదేవీలు, కుటుంబ విషయాల పట్ల శ్రద్ధ వహిస్తారు. ప్రింటింగ్ రంగాల వారికి మందకొడిగా ఉంటుంది. మీ జీవిత భాగస్వామి సలహా మీకెంతగానో నచ్చుతుంది. పత్రిక, వార్తా సంస్థలలోని వారి ఏమరుపాటుతనం వల్ల స్వల్ప ఇబ్బందులు తప్పవు.

**ధనుస్సు:** ఎంత శ్రమించినా ఆదాయం అంతంత మాత్రంగానే ఉంటుంది. స్త్రీలకు షాపింగ్‌లోను, పనివారల విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. నిరుద్యోగులు వచ్చిన తాత్కాలిక అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవటం శ్రేయస్కరం. వ్యాపారాల్లో కొత్త కొత్త పథకాలతో కొనుగోలుదార్లను ఆకట్టుకుంటారు.

**మకరం:** ఆడిట్, అకౌంట్స్ రంగాల వారికి పని ఒత్తిడి, చికాకులు తప్పవు. బంధువులతో చిన్న చిన్న కలహాలు జరిగే ఆస్కారం ఉంది. రవాణా రంగాలలో వారికి మిశ్రమ ఫలితం కానవస్తుంది. ప్రముఖుల పరిచయాలు, పాత మిత్రుల కలయిక మీ ఉన్నతికి దోహదపడతాయి. ఆదాయానికి సరిపడని ఖర్చు కానవస్తుంది.

**కుంభం:** దూర ప్రయాణాలలో వస్తువుల పట్ల మెళుకువ అవసరం. హామీలు, చెక్కుల జారీల్లో ఏకాగ్రత వహించండి. ఇంజనీరింగ్, మెడికల్, కంప్యూటర్, శాస్త్ర రంగాల వారికి పురోభివృద్ధి.

**మీనం:** వ్యాపారాల్లో నష్టాలు, ఆటంకాలు క్రమేణా అధికమిస్తారు. స్త్రీలపై

## సన్మార్గమే నిర్దేశం కావాలి



**నిర్దేశం** అనే పదానికి చూపించు, ఆజ్ఞాపించు, సూచించు అని అర్థాలున్నాయి. నిర్దేశకుడు అంటే ఆజ్ఞాపించువాడు, చూపించువాడని అర్థం. దేనిని చూపాలి? ఏం ఆజ్ఞాపించాలి..? అనేవి ఆయా వ్యక్తుల వ్యక్తిత్వాన్ని నిర్దేశిస్తుంది. గీతలో అర్జును డికి మార్గోపదేశం చేయడంతో పాటు తానే మార్గ నిర్దేశం అయ్యాడు కృష్ణ భగవానుడు. ఈ జగత్తులో ప్రతి మానవుడు తాను జీవించే విధానం లేదా కర్మల ద్వారా సమాజాన్ని ప్రేరేపిస్తుం టాడు. కొందరు రచనల ద్వారా, మరికొందరు కళల ద్వారా, ఇంకొందరు వృత్తిద్వారా మార్గనిర్దేశం చేస్తూనే ఉన్నారు. ప్రకృతిలోని ఇతర జీవరాశులు సైతం తమదైన శైలిలో మార్గనిర్దేశం చేస్తుంటాయి.

సత్యయుగంలో మానవులు షోడష కళలతో సర్వ శ్రేష్టంగా జీవించేలా దేవతలు మార్గనిర్దేశం చేశారు. త్రేత్రాయుగంలో సైతం మానవులు గౌరవం, సోదరభావంతో మెలుగుతూ సామాజిక విలువలను ఉన్నతపథంలో నిలిపారు. ద్వాపర యుగంలో భక్తిమార్గం సమాజానికి సరైన దిశా నిర్దేశం చేసింది. రుషులు, మునులు, తపోధ నులు.. పరమాత్ముడి గుణగణాలను తెలియజేస్తూ ఎన్నో కావ్యాలను వెలువరించారు. ధర్మగ్రంథాలుగా ప్రాచుర్యం పొందిన ఈ కావ్యాలు నేటికి సామాన్య మానవులకు సైతం మార్గ నిర్దేశం చేస్తున్నాయి.

సాంఘిక జీవనంలో భాగంగా ఉన్న మనం.. ఆ సమాజానికి కీడు తలచడం సరికాదు. ప్రాణికోటి శుభం కోరే పరమాత్ముడి సంతానంగా ఉన్న మనం.. అశుభం కోరడం సమంజసం కాదు. ఎన్ని కష్టాలు ఉన్నా.. మనసా, వాచా, కర్మణా మంచినే కోరాలి. పరమ శివుడు నిర్దేశించిన శ్రీమతం ద్వారా సర్వ సమాజానికి అంతా మంచే జరుగుతుంది. మానవ జీవితంలో ఎదురయ్యే సమస్యలు యుద్ధంలాంటివైతే.. వాటిని ఎలా గెలువగలమో నిర్దేశిస్తూ మరొకరికి మార్గదర్శనం చేయాలి. పలాయనవాదులను చరిత్ర అసమర్థులుగా తేల్చి చెప్పింది. కష్టనష్టాలకోర్చి ముందుకు సాగేవాడే సమర్థుడు. అందుకే స్వామి వికేకానందుడు సమర్థవంతులైన కొందరి జీవితమే చరిత్ర అని వ్యాఖ్యానించారు. బీదవాడుగా జన్మించడం తప్పుకాదు. పేదవాడిగా మరణించడమే తప్పు అంటూ ఓ కవి నిర్దేశించారు. దీన్ని సార్థకం చేసుకున్నవారే సమర్థులు. అలాగని ప్రతి ఒక్కరూ ధనవంతులై పోవాలని కాదు. స్వయంకృషితో ఎదగాలని కవి భావం. ప్రతి వ్యక్తీ తన కుటుంబ పోషణకు సరిపడా ధనం ధర్మమార్గంలో సంపాదించాలి. కాని, అవసరాల కోసం పక్కవాడి పొట్ట కొట్టకూడదు. మాయమాటలు చెప్పి సాయం పొందడం అనైతికం. బీదరికం అనేది జీవిత సామర్థ్యం నిరూపించుకోవడానికి అందిన వరంగా భావించాలి. అందుకు తగ్గట్టుగా ధర్మబద్ధమైన మార్గాన్ని నిర్దేశించుకోవాలి. ఈశ్వరీయ జ్ఞాన యోగాల సంపదను సముపార్జించ కుండా శరీరం వదలడం అంటే మీ జీవనయానం సరైన దిశలో సాగలేదనే అర్థం.

వేదాలు, పురాణాలు, ఇతిహాసాలు ఏది మంచి, ఏది చెడు తెలియజేస్తూ మనుష్యులను ముందుకు నడిపిస్తు న్నాయి. ఆదికాలం నాటి మానవ జీవన విధానం వేదాలలో అక్షర రూపమైందా..? వేదాక్షర రూపాన్ని మానవులు పాత్రగా పోషించి ఇతిహాసం అని అంటున్నారా..? అనేది అసలు ప్రశ్న. అయితే ఈ రెండూ ఒకే చక్రంలో తిరుగుతున్నాయి. ఇందులో ఏది ముందు, ఏది తర్వాత అన్న భేదం లేదు. ఈ రెండూ మనుష్య జాతిని సరైన మార్గంలో నడిపిం చడానికి పరమాత్ముడు సృష్టించిన అద్భుతమైన శక్తులే.

## సంకీర్తన



రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

## ప్రపంచ డెంగ్యూ నివారణ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ

భీమునిపట్నం : ప్రపంచ డెంగ్యూ నివారణ దినోత్సవం సందర్భంగా జివిఎంసి మలేరియా నివారణ విభాగం ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. భీమిలి జోనల్ కమీషనర్ సి.హెచ్ గోవిందరావు, జివిఎంసి మలేరియా నివారణ అధికారి బి.సన్యాసినాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భీమునిపట్నం పురవీధుల్లో ప్రజలనుద్దేశించి మాట్లాడారు. ఇళ్ల ముందు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని తెలిపారు. నీటి మీద మూతలు ఉంచాలనీ తెలిపారు. ఒకవేళ జ్వరం వస్తే అశ్రద్ధ చేయకుండా ఆసుపత్రికి వెళ్ళి తనిఖీ చేయించుకోవాలనీ కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ రవికుమార్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తాండవ రిజర్వాయర్‌లో గుర్తు తెలియని మృతదేహం



నాతవరం : తాండవ రిజర్వాయర్ గుర్తు తెలియని మృతదేహం శుక్రవారం సాయంత్రం లభ్యమైంది. 24 సంవత్సరాల వయస్సు గల వ్యక్తి నీలం కలర్ షర్టు, ఎడమ చేతికి ఉంగరం ధరించి ఉన్నాడు. మెడలో ఆంజనేయస్వామి లాకెట్ ధరించి ఉన్నాడు. ఎవరికైనా తెలిస్తే సమాచారం ఇవ్వాలని నాతవరం ఎస్సై వి.సత్యనారాయణ తెలిపారు.

## పరుచూరి అనుచరుడిపై జనసైనికుడి కత్తిపోటు



సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

అనకాపల్లి : ఇటీవల ఎన్నికల్లో జనసేన పార్టీ తరపున అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన పరుచూరి భాస్కరరావు అనుచరుడు, ఆఫీస్ అసిస్టెంట్ రాజేష్ మీద జనసైనికుడు వాకాడ మదన్ కత్తితో దాడికి దిగాడు. గురువారం అర్ధరాత్రి లంకా కుమారి అనే మహిళ ఇంట్లోకి వెళ్లి మదన్ ఈ దురాఘతానికి పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మదన్, కుమారితో సహ జీవనం సాగించేవాడు. కొన్ని నెలల క్రితం వారి మధ్య మనస్పర్థల కారణంగా విడిపోయారు. తన ప్రేయసి ఇంకొకరితో ఉంటుందని, సమాచారం అందుకున్న మదన్ మరో ముగ్గురు వ్యక్తులతో కలిపి ఆమె ఇంటికి వెళ్లి కుమారి రాజేష్‌పై కత్తితో దాడి చేశారు. ప్రస్తుతం గాయపడిన వారు విశాఖ కేజీహెచ్ లో చికిత్స పొందుతున్నారు. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఓట్ల లెక్కింపు సమయంలో అనుక్షణం అప్రమత్తం

### ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు

శ్రీకాకుళం : సాధారణ ఎన్నికలకు సంబంధించి ఈ నెల 23న జరిగే ఓట్ల లెక్కింపులో పాల్గొనే ఏజెంట్లంతా ప్రతి క్షణం అప్రమత్తంగా వ్యవహరించాలని ఏజెంట్లకు ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు సూచించారు. రాష్ట్ర పార్టీ ఆదేశం మేరకు సమావేశానికి విలేకరులను అనుమతించలేదు. రాష్ట్ర పార్టీ ఇప్పటికే ఓట్లలెక్కింపులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శిక్షణ ఇచ్చిన రిసోర్సుపర్సన్లు పాల్గొన్నారు. ఇచ్ఛాపురం, పాతపట్నం, నరసన్నపేట, నియోజకవర్గాలకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు శిక్షణ ఇచ్చారు. ఎక్కడైనా అనుమానం వస్తే అభ్యంతరం ఎలా వ్యక్తం చేయాలి, ఎవరికి ఫిర్యాదు చేయాలి తదితర అంశాలపై న్యాయవాది కింజరాపు అచ్చెన్నాయుడు సూచించారు. ఇచ్ఛాపురం, పాతపట్నం, నరసన్నపేట శాసన సభ్యులు డాక్టర్ బెందాళం అశోక్‌కుమార్, కలమట వెంకటరమణ, బగ్గు రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానంతో ఎనలేని సంతృప్తి

### రక్తదాతలను అభినందిస్తున్న వంశధార ఎస్‌ఈ సురేంద్రరెడ్డి

శ్రీకాకుళం : రక్తదానంతో ఎనలేని సంతృప్తి లభిస్తుందని.. స్వచ్ఛంద రక్తదానం చేయడానికి అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాలని వంశధార సూపరింటెండింగ్ ఇంజినీర్ (ఎస్‌ఈ) సురేంద్రరెడ్డి కోరారు.శ్రీకాకుళం నగరంలోని రెడ్‌క్రాస్ రక్తనిధిలో ఆయన టెక్కలి, హిరమండలం డివిజన్ల పరిధిలోని జలవనరుల శాఖ ఉద్యోగులు నిర్వహించిన స్వచ్ఛంద రక్తదాన శిబిరంలో మాట్లాడారు. వంశధార సర్కిల్ నుంచి 300 మంది ఉద్యోగులు రక్తదానం చేయడానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. అనంతరం రక్తదానం చేసిన 21 మందికి ధ్రువపత్రాలు అందజేసి అభినందించారు. టెక్కలి, హిరమండలం ఈఈలు బి.శేఖర్, సుశీల్‌కుమార్‌తో పాటు పలువురు ఇంజినీర్లు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వేసవి తాపానికి చలివేంద్రాలు అవసరం

### - మున్సిపల్ కమిషనర్ సింహాచలం



యలమంచిలి : ప్రజలు మండే ఎండలకు వడదెబ్బ తగిలి అవకాశం ఉన్నందువల్ల జన సంచారం గల ప్రదేశాలు మజ్జిగ చలివేంద్రాలు అవసరమని యలమంచిలి మున్సిపల్ కమిషనర్ సింహాచలం అన్నారు. శుక్రవారం పట్టణంలో దిమిలి రోడ్డు సెంటర్‌లో మున్సిపాలిటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మజ్జిగ చలివేంద్రాన్ని సింహాచలం ప్రారం భించారు. ఈ చలివేంద్రం ద్వారా రోజుకి 80 లీటర్ల మజ్జిగని ప్రజలకు అందజేయ నున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో డిఈ సురేష్, మల్లేశా, హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ ఉచిత విద్య

విశాఖ సిటీ: జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ శాఖల వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలలు, కేజీబీవీ, బెస్ట్ అవైలబుల్ స్కూల్లో చదివి పదో తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులకు ఇంటర్మీడియట్‌లో కార్పొరేట్ కళాశాలలో ఉచిత విద్య అందించేందుకు అర్హులైన ఆసక్తిగల విద్యార్థులు నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ వి.జయ ప్రకాష్ ఒక ప్రకటనలో తెలియజేశారు.2019 మార్చి లో పదో తరగతి పరీక్షలు రాసి ఇటీవల విడుదల చేసిన ఫలితాల్లో 7.0, జిపిఏ అంతకంటే ఎక్కువ మార్కులు సాధించిన ఎస్సీ ఎస్టీ బీసీ ఈబీసీ మైనార్టీ వికలాంగ విద్యార్థిని, విద్యార్థులు ఈ కార్పొరేట్ ఉచిత విద్యుత్ పథకానికి అర్హులుగా పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా ఎంపిక చేసిన పేరొందిన ప్రైవేటు కార్పొరేట్ కళాశాలలలో ఇంటర్మీడియట్ విద్య ను రెసిడెన్షియల్ విధానంలో ఉచితంగా చదివిస్తామని తెలిపారు. వార్షికాదాయం ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు రెండు లక్షల రూపాయల లోపు ఇతరులకు లక్షలోపు ఉండాలని పేర్కొన్నారు. ఆసక్తిగల విద్యార్థులు తమ దరఖాస్తులను http:///jnanabhumi.ap.gov.in వెబ్ సైట్ ద్వారా ఈ నెల 18 నుంచి 31 వరకు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రైవేటు పాఠశాలలో చదివిన విద్యార్థులు ఈ పథకానికి అనర్హులని స్పష్టం చేశారు.

# ఓట్ల లెక్కింపు గదుల పనులు వేగవంతం చేయాలి

### స్ట్రాంగ్‌రూమ్‌లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జె.నివాస్



ఎచ్చెర్ల : సార్వత్రిక ఎన్నికల ఫలితాలకు సంబంధించి ఈ నెల 23న నిర్వహించనున్న కౌంటింగ్ ప్రక్రియకు సంబంధించి గదులను పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జె.నివాస్ అన్నారు. ఎచ్చెర్ల మండలం చిలకపాలెం సమీపంలోని శ్రీ శివాని ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని, స్ట్రాంగ్‌రూమ్‌లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కౌంటింగ్‌కు సంబంధించి సౌకర్యాలు, ఏ విధంగా ఏర్పాటుచేయాలనేదానిపై అధికారులకు మార్గదర్శకాలు ఇచ్చారు. అన్ని కౌంటింగ్ గదులకు ఏసీలు ఏర్పాటుచేయాలన్నారు. పంకాలు, విద్యుత్తుదీపాలు అవసరం మేరకు సిద్ధం చేయాలని చేయాలని ఆదేశించారు. అంతర్జాలం, వైఫై సౌకర్యాలు, భోజనాలు ఏర్పాటుచేయాలన్నారు. అనంతరం ఎచ్చెర్లలో శనివారం నుంచి ఇచ్చే కౌంటింగ్ శిక్షణ కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించారు. ఆయన వెంట కౌంటింగ్ గదుల ఇన్‌ఛార్జి అధికారులు బి.గోపాల కృష్ణ, ఎస్‌ఈ బి.దేవవరప్రసాద్ తదితరులు ఉన్నారు.

# శారీరక ధృడత్వానికి, మానసిక వికాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయి : బుద్దా మహలక్ష్మినాయుడు



విశాఖపట్నం : శారీరక ధృడత్వానికి, మానసిక వికాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని ముఖ్య అతిథి జివియంసి జనన మరణ సబ్ రిజిష్ట్రార్ బుద్దా మహలక్ష్మినాయుడు అన్నారు. అగనంపూడి జిల్లా పరిషత్ ప్రాంగణంలో జివియంసి ఆధ్వర్యంలో కరాటే, జిల్లా బాల్ బాడ్మింటన్ అకాడమీ ఆధ్వర్యంలో బాల్ బాడ్మింటన్ వేసవి క్రీడా (సమ్మర్ క్యాంప్) శిబిరంను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బుద్దా మహలక్ష్మి నాయుడు మాట్లాడుతూ సమ్మర్ క్యాంప్‌ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, వీటివలన విజ్ఞానం, శారీరక ఆరోగ్యానికి ఎంతో దోహదపడుతుందని సమ్మర్ క్యాంప్ ముగింపులో వీరికి ప్రశంసాపత్రాలు అందజేయడం జరుగుతుందని అన్నారు. ఏడిసి ఛైర్మన్ 'బలిరెడ్డి సత్యన్నారాయణ' అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా బాల్ బాడ్మింటన్ కార్యదర్శి సి.హెచ్.వెంకటరావు, బాల్ బాడ్మింటన్ కోచ్ సి.హెచ్. అప్పారావు, కరాటే కోచ్ బాబి, స్థానిక నాయకులు ఈగల చిన రమణ, బలిరెడ్డి శ్రీనివాసరావు, కడిమి హనుమంతరావు, కొలిపాక అప్పారావు, సిడబ్ల్యూసి కార్యదర్శి వంకర రాము, విద్యార్థులు, సమ్మర్‌క్యాంప్‌లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఆర్‌పి పేట ఉన్నత పాఠశాలలో సమ్మర్ క్యాంప్‌లు ప్రారంభం

### జూన్ 8వరకూ విద్యార్థులకు కిక్ బాక్సింగ్, కరాటేలో శిక్షణ



కంచరపాలెం : జివియంసి 36వవార్డు పరిధి కంచరపాలెం ఆర్.పి పేట ఉన్నత పాఠశాలలో సమ్మర్ కోచింగ్ క్యాంప్‌లు ప్రారంభమయ్యాయి. ఈనెల 17వతేదీ నుంచి జూన్ 8వరకూ 17 ఏళ్లలోపు విద్యార్థులకు కిక్ బాక్సింగ్, కరాటేలో శిక్షణ ఇవ్వనున్నారు. తొలిరోజు శిక్షణకు 42మంది విద్యార్థినీ, విద్యార్థులు హాజరయ్యారు. కోచ్‌లు జానకిరాము, హరీష్‌కుమార్ విద్యార్థులకు తర్ఫీదు నిస్తున్నారు. ఈ సందర్భంగా జానకిరాము మాట్లాడుతూ 23 రోజుల పాటు విద్యార్థులకు కిక్ బాక్సింగ్, కరాటేలో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. జివియంసి కమిషనర్ హరి నారాయణన్ ఆదేశాల మేరకు స్పోర్ట్స్ డైరెక్టర్ వై.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మర్ కోచింగ్ క్యాంప్‌లను విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ క్యాంప్‌ను ఆర్.పిపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆర్.శ్రీనివాసరావు సందర్శించారు. జివియంసి అంద జేసిన (డైట్ ఫుడ్) గుడ్లు, బిస్కెట్స్ ప్యాకెట్స్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లా సాన్ని కలిగిస్తాయని చెప్పారు. విద్యార్థులు చదువుతో పాటు రోజుకు గంట పాటు వ్యాయామం, కరాటే, కిక్ బాక్సింగ్ చేయాలని సూచిం చారు. శరీరం ధృడంగా ఉన్న ప్పుడే మానసిక ఉల్లాసంగా వుండేందుకు అవకాశం వుంటుం దన్నారు. 42మంది విద్యార్థులలో మా స్కూల్ పిల్లలు 18మంది పైగా వుండడం నాకు ఎంతో ఆనందంగా వుందన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాలపై అవగాహన ఉండాలి

### నాతవరం ఎస్సై సత్యనారాయణ



మాట్లాడుతున్న నాతవరం ఎస్సై సత్యనారాయణ


నాతవరం : సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన ఉండాలని నాతవరం ఎస్సై వి.సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మండలంలో వైడిపేట ఎస్‌బిఐ బ్రాంచ్ వద్ద ఖాతదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై సత్యనారాయణ మాట్లాడుతూ ప్రస్తుతం సైబర్ నేరాలు అధికమయ్యాయన్నారు. కొంత మంది పని కొట్టుకొని సైబర్ నేరాలకు పాల్పడుతున్నారన్నారు. కావున మహిళలు జాగ్రత్తగా ఉండాలన్నారు. బ్యాంకులు, ఏటిఎం కేంద్రాలకు వెళ్లినప్పుడు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. గుర్తు తెలియని వారు ఎవరికి తమ ఏటిఎం కార్డు ఇవ్వరాదన్నారు. ఎవరైనా ఫోన్ చేసి మీ ఏటిఎం బ్లాక్ అయింది మీ ఆధార్ కార్డు నెంబరు చెప్పండి అని అడిగితే చెప్పకూడదన్నారు. బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఖాతాదారులు అప్రమత్తంగా లేకపోతే డబ్బులు మయమయ్యే ప్రమాదం ఉందన్నారు. వ్యక్తిగత వివరాలు ఎప్పుడు ఎవరికి తెలియజేయరాదన్నారు. ముఖ్యంగా మహిళలు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ సిబ్బంది, మహిళలు, ఖాతాదారులు పాల్గొన్నారు.

## జిల్లా వైకాపా ప్రధాన కార్యదర్శిగా అండిబోయిన అప్పారావు



గాజువాక: ఉక్కు ఉద్యోగి, బిసి సెల్ నాయకులు అండిబోయిన అప్పారావు జిల్లా వైకాపా ప్రధాన కార్యదర్శిగా నియమితులైయ్యారు. రాష్ట్ర వైకాపా అధ్యక్షులు వైయస్‌జగన్ జారీ చేసిన ఉత్తర్వులను జిల్లా వైకాపా అధ్యక్షులు వంశీకృష్ణయాదవ్ చేతుల మీదుగా అందజేసారు. పారిశ్రామికప్రాంతం జీవీయంసీ 52వ వార్డు ఉడాకాలనీ నివాసం ఉంటున్న అండిబోయిన అప్పారావు ఉక్కు ఉద్యోగిగా విధులు నిర్వహించడమే కాకుండా ఉక్కు బి.సి.సెల్ నాయకులుగా, ఉడాకాలనీ అధ్యక్షులుగా బాధ్యతలను నిర్వహిస్తున్నారు. వైకాపాలో ఉంటూ పార్టీ అభివృద్ధికి ఎనలేని సేవలను అందిస్తున్నారు. ఈ మేరకు శుక్రవారం గాజువాక వైకాపా అసెంబ్లీ అభ్యర్థి తిప్పలనాగిరెడ్డి అండిబోయిన అప్పారావును శాలువ కప్పి, పుష్పగుచ్ఛానిచ్చి అభినందించి శుభాకాంక్షలను తెలిపారు. కష్టబడి పార్టీఅభివృద్ధి కోసం పనిచేసిన ప్రతీ ఒక్కరికీ పార్టీ తగిన గుర్తింపునిస్తుందని అన్నారు. అప్పారావు సేవలను అధిస్థానం గుర్తించి ఈ పదవికి ఎంపిక చేయడం ఆనందంగాఉందని అన్నారు. ఈ సంధర్భంగా వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన అండిబోయిన అప్పారావు మాట్లాడుతూ తను పార్టీ ఆవిర్భావం నుంచి నేటివరకు పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ, పార్టీ అభివృద్ధికి పాటుపడుతున్నానని అన్నారు. ఈ పదవితో మరింత బాధ్యత పెరిగిందని అన్నారు. అధిస్థానం తన సేవలను గుర్తించి తగిన ప్రాధాన్యత కల్పించిందని ఆనందం వ్యక్తం చేసారు. ఈ పదవికి ఎన్నికైందుకు కారకులైన వంశీశ్రీనివాస్ యాదవ్‌కు, తిప్పల నాగిరెడ్డికి అభిమానులను కృతజ్ఞతలను తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యువకుడు చెట్టుకు ఉరిపోసుకొని మృతి



గాజువాక : దువ్వాడ పోలీస్‌స్టేషన్ పరిధి శివారు ప్రాంతంలో యువకుడు చెట్టుకు ఉరిపోసుకొని మృతిచెందాడు. శుక్రవారం దువ్వాడ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం........దువ్వాడ పోలీస్టేషన్ పరిధిలోగల ఆంజినేయస్వామి ఆలయం నుంచి దువ్వాడ రైల్వే స్టేషన్ మద్యలో గల రిజర్వ్ ఫారెస్ట్‌లో గుర్తు తెలియని శవం ఉందని సమాచారం వచ్చిందని, దీంతో సంఘటన స్థలానికి చేరుకొని గాలింపు చర్యలు చేపట్టామని తెలిపారు. అయితే అక్కడ ఒక చెట్టుకు ఉరిపోసుకొని ఉన్న మృతదేహాన్ని కనుగొన్నామని తెలిపారు. సుమారు 10రోజుల క్రితం ఈ సంఘటన జరిగివుంటాదని, దానివలన శవం పూర్తిగా కుళ్లిపోయిందని, గుర్తుపట్టలేని పరిస్థితి నెలకొందని తెలిపారు. సుమారు 25సం నుంచి 30సం.వయస్సు ఉండే యువకుడిదిలాగా ఉందని అనుమానం వ్యక్తం చేసారు. మృదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కెజిహెచ్‌కు తరలించామని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు దువ్వాడ సి.ఐ. కిషోర్‌కుమార్ తెలిపారు.

# ఓట్లు లెక్కింపునకు రంగం సిద్ధం....ఆర్‌డిఓ బి.వెంకటరమణ

అమలాపురం : ఈ నెల 23వ తేదీన జరగబోయే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన ఓట్ల లెక్కింపునకు ఏవిధ మైన అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి మరియు అమలాపురం రెవెన్యూ డివిజనల్ అధికారి బి.వెంకటరమణ తెలియచేశారు. అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గానికి పోటీ చేసిన వివిధ పార్టీల అభ్యర్థులు, ఏజంట్లతో గురువారం అమలాపురం ఆర్డీవో కార్యాలయంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ పైన మరియు కౌంటింగ్ హాల్లో పాటించవలసిన నియమ నిబంధనల పై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్డీవో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ కౌంటింగ్ హాల్లో పార్టీల అభ్యర్థులు, కౌంటింగ్ ఏజంట్లు క్రమశిక్షణతో వ్యవహరించాలని సూచించారు. ఇందుకు సంబంధించి అభ్యర్థులు ముందుగానే వారి ఏజంట్లకు శిక్షణ ఇవ్వాలని ఆర్డీవో సూచించారు. కౌంటింగ్ తేదీకి ముందురోజు అనగా ఈ నెల 22వ తేదీన మధ్యాహ్నం పోస్టల్ బ్యాలెట్ బాక్సులను కాకినాడ లోని రంగరాయ మెడికల్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ హాల్నకు తీసుకు వెళ్లడం జరుగుతుందని అన్నారు. కౌంటింగ్ రోజు ఉదయం ఆరు గంటలకే అభ్యర్థులు, ఎన్నికల ఏజంట్లు, కౌంటింగ్ ఏజంట్లు కౌంటింగ్ హల్ కు చేరుకోవాలని ఆర్డీవో సూచించారు. ఓట్ల కౌంటింగ్ నకు మూడంచెల భద్రతా చర్యలు చేపడుతున్నామని, ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు నియమ నింబంధనలను అభ్యర్థులు, ఏజంట్లు తప్పక పాటించాలని ఆర్డీవో తెలియచేశారు. కౌంటింగ్ హాల్లో ఎన్నికల పరిశీలకులు, రిటర్నింగ్ అధికారి వద్ద మినహా వేరెవ్వరి వద్ద సెల్ ఫోన్లు అనుమతించబడవని అభ్యర్థులు వారి ఏజంట్లకు ఈ విషయం ముందుగానే తెలియచేసి సెల్ ఫోన్లు, పెన్ డ్రైవ్ ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు ఏవి తీసుకు రాకుండా చూడాలని ఆర్డీవో తెలియచేశారు. కౌంటింగ్ రోజు ఉదయం 7.30 గంటలకు కౌంటింగ్ ప్రారంభించడానికి ముందు రిటర్నింగ్ అధికారి, ఎన్నికల పరిశీలకులు, పోటీ చేసిన అభ్యర్థులు వారి ఎన్నికల ఏజంట్ల సమక్షంలో ఈవీఎమ్లు వున్న స్ట్రాంగ్ రూమ్ ఓపెన్ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. స్ట్రాంగ్ రూమ్ ఓపెన్ చేసినపుడు అభ్యర్థి లేదా ఎన్నికల ఏజంటు స్ట్రాంగ్ రూమ్ వద్ద సీళ్లను పరిశీలించుకోవాలని ఆర్డీ వో తెలియచేశారు.

కౌంటింగ్ ప్రక్రియ మొదలు పెట్టిన తరువాత వచ్చిన కౌంటింగ్ ఏజంట్లను కౌంటింగ్ హాల్ లోపలికి అనుమతించడం జరగదని ఆర్డీవో తెలిపారు. కౌంటింగ్ రోజు ఉదయం 8.00 గంటలకు మొదటగా పోస్టల్ బ్యాలెట్ ను లెక్కించడం జరుగుతుందని, అనంతరం 8.30 గంటల నుండి ఈవీఎమ్ కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభించడం జరుగుతుందని ఆర్డీవో తెలియచేశారు. ప్రతీ రౌండ్ ముగిసిన అనంతరం 17-సి పార్ట్ 2 అంద చేయడం జరుగుతుందని ఆర్డీవో తెలిపారు. కౌంటింగ్ పూర్తి అయిన తదుపరి అనగా ఫలితాలు ప్రకటించడానికి ముందు లాటరీ ద్వారా ఎంపిక చేయబడిన ఐదు వీవీప్యాట్ల యందుగల స్లిప్పులను ఒకదాని తరువాత ఒకటి లెక్కించి కౌంటింగ్ పూర్తి అయిన తరువాత గెలుపొందిన అభ్యర్థిని ప్రకటించడం జరుగుతుందని ఆర్డీవో తెలియచేశారు. కౌంటింగ్ ఏజంట్ల పరు, ఇతర వివరాలను ఈ నెల 20వ తేదీ లోపు సత్వరం అంద చేయాలని, 21వ తేదీన వారికి గుర్తింపు కార్డులు జారి చేయడం జరుగుతుందని ఆర్డీవో తెలియచేశారు. కౌంటింగ్ నకు సంబంధించిన అన్ని అంశాలు పూర్తి అయిన

"తే ఈవిఎమ్లను జిల్లా వేర్ హౌస్నకు తరలించడం జరుగ్గుతుందని, కాబట్టి ఈవీఎమ్ల సీలింగ్ మరియు వాటి తరలింపు సమయంలో పోటీ చేయు అభ్యర్థులు, ఏజంట్లు హాజరై ధ ృవీకరించుకోవాలని ఆర్డీవో కోరారు. ఈ సమావేశంలో అల్లవరం మండల తహశీల్దారు జి.వి.శేషగిరిరావు, ఉప్పలగుప్తం మండల తహశీల్దారు ,విస.లక్ష్మి, తెలుగుదేశం పార్టీ తరపున ఎ.సురేష్, బిజెపి తరపున అభ్యర్థి పెయ్యల శ్యామ్ ప్రసాద్, ఇన్సార్ సిపి తరపున ఇళ్ల వెంకట సత్యన్నారాయణ, విడుదలై చిరుతైగల్ కచ్చి పార్టీ తరపున అభ్యర్థి బొంతు విరమణ, జన సేన పార్టీ తరపున బాలమణికంఠస్వామి గాంధీ, ఇండిపెండెంటు అభ్యర్థులు కాశీ చంద్రమౌళి, డి రవికుమార్, డిప్యూటీ తహశీల్దార్లు బాజీ, శ్రీనివాఫ్, ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దారు అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# కుట్టు మిషన్ శిక్షణ పారంభించిన మంత్రి మల్లాడి



యానాం : నియోజకవర్గంలో మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ పై శిక్షణ ఇచ్చేశిబిరాన్ని శుక్రవారం ఉదయం పుదుచ్చేరి అరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణా రావు పారంభించారు .

స్థానిక మెట్టుకూరు గల దొమ్మేటి సామిల్ సాగర్ చర్చ్ నందు మహిళలు స్వయం ఉపాధి పొందేందుకు గాను ఉచితంగా శిక్షణ ఇచ్చే ఈ కార్యక్రమంలో మంత్రి మల్లాడి ముఖ్య అతిధిగా పాల్గొన్ని పారంభించారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మహిళలు ఇలాంటి శిక్షణలు పొందటం వల్ల స్వయం ఉపాధి కలుగుతుందని మీ కుటుంబ అభివృద్ధికి తోడ్పడుతుందని అన్నారు.

ఈ సందర్భంగా శిక్షణ శిబిరాన్ని ఏర్పాటుచేసిన దొమ్మేటి సామెల్ సాగర్ ను అభినందించారు అనంతరం శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## కాకినాడలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ దళిత నేత హ్యేరీ అస్తమయం

### - పార్టీకి తీరనిలోటు... - శోకసంద్రంలో అభిమానులు



కాకినాడ : 82-85 మధ్యకాలంలో విలియం హ్యేరీ ఎన్.ఎస్.యు.ఐ .జాతీయ స్టూడెంట్ యూనియన్ అధ్యక్షుడుగా పనిచేసి అప్పటిలో విద్యార్థుల సమస్యలపై చురుకైన పాత్ర పోసించారు.

కాకినాడ జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో మొట్టమొదటి ఇంజనీరింగ్ బ్యాచ్ లో బీ .టెక్ (సివిల్) పట్టా పొందారు. తర్వాత కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరి .ఏఐసీసీ కార్యకర్తగా పనిచేసి,నాటి అమలాపురం మాజీ ఎంపీ కుసుమ కృష్ణమూర్తి,ప్రధాన అనుచరుడుగా ఉంటూ కాంగ్రెస్ పార్టీకి తాను తుది శ్వాస విడిచేవరకు... పనిచేశారు.మాజీ ఎంపీ హర్షకుమార్ కి ప్రాణమిత్రిడు , మాజీ స్పీకర్ జీఎంసీ బాలయోగి కి అప్తుడు .ఆయన తూర్పు గోదావరి జిల్లాలో 1985వ సంవత్సరం నుంచి క్రైస్తవ సమస్యలపై స్పందించి క్రైస్తవుల పై జరుగుతున్న దాడులను ఖండించిన క్రైస్తవులకు బాసటగా ఉన్న వ్యక్తి విలియం హ్యేరీ. కొద్దిరోజులుగా ఆరోగ్య సమస్య కారణంగా...కాకినాడలోని ఓ కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ...17మే,2019 శుక్రవారం నాడు కాంగ్రెస్ పార్టీని, అభిమానులను, కుటుంబ సభ్యులను వదిలి అందని లోకాలకు వెళ్ళిపోయినందుకు విచారిస్తున్నామని బంధువులు, అభిమానులు, కార్యకర్తలు తెలిపారు.

# యాంటీ టీబీ డే

కాకినాడః 2025 నాటికి క్షయ వ్యాధిని రూపుమాపే లక్ష్యంతో ప్రతి నెలా 3వ శుక్రవారం యాంటీ టిబి డే కార్యక్రమాలను జిల్లాలో విస్తృతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా అధికారులను కోరారు.

శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్తి కేయ మిశ్రా తమ క్యాంపు కార్యాలయంలో క్షయ వ్యాధి నిర్మూలన పై ప్రజలలో అవగాహన, చైతన్యం పెంపొందించేందుకు చేపట్టిన ఐఈసి కార్యక్రమాల్లో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ ప్రచురించిన గోడపత్రికలను, చార్ట్ లను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నూతన జాతీయ క్షయ నియంత్రణ కార్యక్రమం క్రింద 2025 నాటికి దేశంలో క్షయ వ్యాధిని సమూలంగా నిర్మూలించేందుకు భారత ప్రభుత్వం 2017-2025 వ్యూహాత్మక ప్రణాళిక చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా క్షయ వ్యాధి నివారణ పై ప్రజలలో సమగ్రమైన అవగాహన కల్పించేందుకు ప్రతి నెలా 3వ శుక్రవారం యాంటీ టిబి డే కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోందన్నారు. క్షయ వ్యాధి ఉనికిని ప్రారంభ దశలో నే గుర్తించి ప్రామాణిక చికిత్సను ప్రత్యేక పర్యవేక్షణలో అందించేందుకు జిల్లాలో 24 టిబి ట్రీట్ మెంట్ యూనిట్లు, ఒక డాట్ సెంటర్, 63 మైక్రోస్కోపిక్ సెంటర్లు, 6 సిబిఎన్ఎఎటి మెషిన్లు, ఆర్టి-పిసిఆర్ మిషన్లు పనిచేస్తున్నాయన్నారు. క్షయ ఒక అంటువ్యాధని, క్షయ రోగి దగ్గినపుడు, తుమ్మినపుడు రోగ క్రిములు ఇతరులకు వ్యాపిస్తాయన్నారు. ఎవరికైనా 2 వారాలకు మించి దగ్గు, కల్లె, జ్వరం, బరువు, ఆకలి తగ్గుదల, ఉమ్మినపుడు రక్తం పడటం వంటి లక్షణాలు గుర్తి స్తే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో సంపతించాలని అన్నారు.

# గురి కలిగి జీవించాలి

### ట్రాఫిక్ సిఐ రమణమ్మ

### ఆర్చరీ వేసవి శిక్షణా శిబిరం సందర్శన





కాకినాడ : విద్యార్థి దశనుంచే గురికలిగి జీవించాలని అప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని కాకినాడ ట్రాఫిక్ సిఐ రమణమ్మ పేర్కొన్నారు. జగన్నాధపురం మల్లాడి సత్యలింగ నాయకర్ చారిటీస్ క్రీడా మైదానంలో జరుగుతున్న విలువిద్య వేసవి ఉచిత శిక్షణా శిబిరాన్ని శుక్రవారం ఆమె సందర్శించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఒక లక్ష్యాన్ని నిర్ధేశించుకొని దానిపై గురి పెట్టి సాధన చేసినప్పుడే సాధించగలమన్నారు.అలాగే తల్లి దండ్రుల బాద్యతలను నెరవేర్చి సుమార్గంలో నడవాలన్నారు.విద్యార్థి దవలో సెల్ ఫోన్,టివిలతో కాలక్షేపం చేయకుండా శ్రద్ధగా విద్యనభ్యశించాలని ఆమె కోరారు. విలువిద్య,రైఫిల్ షూటింగ్, కర్రసాము,మల్లయుద్ధం,రన్నింగ్ కత్తి యుద్ధం తదితర క్రీడల ద్వారా నేర్చుకున్న మెలుకవలు బాలబాలికలు ఆత్మరక్షణకు ఉపయోగపడతాయన్నారు.అలాగే సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు వాటిని ఏవిధంగా ఎదుర్కోవాలో వంటి వాటిపై అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మీసాల దుర్గాప్రసాద్,హెడ్ కానిస్టేబుల్, కోరుకొండ మధుబాబు,ఎస్సీ,ఎస్టీకమిటీ సభ్యులు దిమ్మిలి వెంకట్రావు,జగడం రవి,బచ్చు రాజేష్, పిఈటిగోవింద్ మరియుజిల్లా ఆర్చరీ ప్రధాన కార్యదర్శి బచ్చు చంద్రశేఖర్ పాల్గొన్నారు.ఈ వేసవి శిక్షణా శిబిరాన్ని నిర్వహించడానికి సహాయ సహకారాలు అందించిన జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా,ఎస్పీ విశాల్ గున్ని ,సెట్రాజ్ సిఇఒ మల్లిబాబు,చీఫ్ కోచ్ సురేష్ బాబులకు క్రీడాభిమానులు , బాలికలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# ఆకట్టుకున్న మోటారు సైకిల్ ప్రదర్శన



నీలగిరి : ప్రఖ్యాత మెజీషియన్ జాదుగర్ ఆనంద్ ఇంద్రజాల ప్రదర్శనను పురస్కరించుకుని నల్గొండలో జూనియర్ ఆనంద్ తన కళ్లకు గంతలు కట్టుకుని నిర్వహించిన ద్విచక్ర వాహన ర్యాలీ పట్టణవాసులను ఆకట్టుకుంది. పోలీసుల సమక్షంలో కళ్లకు గంతలు కట్టుకుని పట్టణంలో ట్రాఫిక్ ఉన్న ప్రాంతంలో ఎవరి సహాయం లేకుండా వాహనం నడిపారు. పలు కూడళ్లలో ఇంద్ర జాల ప్రదర్శనలు ఇచ్చారు. మండు తున్న రింగు నుంచి వాహనం నడిపారు.

అంతకు ముందు అంబేడ్కర్ ఆడిటోరియంలో ర్యాలీని డీఎస్పీ రమేష్ ప్రారంభించారు.

# పదవ తరగతి విద్యార్థులకు ప్రతిభ పురస్కారం పాల్గొన్న : గణబాబు



ములగాడ: పారిశ్రామిక ప్రాంతం 49 పరిధిలోగల ప్రకాష్ నగర్ లో స్ఫూర్తి ఆధ్వర్యంలో ప్రకాష్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతిలో 10/10 సాధించిన ఏడుగురు విద్యార్థులకు ప్రతిభ పురస్కారం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గణబాబు పాల్గొని ముందుగా విద్యార్థులకు శాలువా కప్పి పుష్పగుచ్ఛాలు ఇచ్చి సన్మానించారు వారికి కొంత నగదును అందజేశారు అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల చదువుకుంటూ ఇంత చక్కని ప్రతిభను చూపించిన విద్యార్థులకు నా చేతుల మీద ప్రతిభా పురస్కారం చేయడం ఆనందంగా ఉందని విద్యార్థులకు ఉన్నత చదువులకు నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని విద్యార్థులకు విద్యార్థుల తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు ముఖ్యంగా ఇలాంటి చక్కని కార్యక్రమాలు సేవా కార్యక్రమాలు చేస్తున్న స్ఫూర్తి టీం సభ్యులకు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు వార్డు అధ్యక్షులు మజ్జి సోమేశ్ కోరిబిల్లి రాము మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్య నారాయణ నిలాపు జోగిబాబు స్ఫూర్తి టీమ్ సభ్యులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అశోక్ భవిష్యత్ ఆలోచనల ప్రతిరూపమే... గడిగెడ్డ నుండి త్రాగునీరు

### మున్సిపల్ ఛైర్మన్ ప్రసాదుల రామకృష్ణ



విజయనగరం : అశోక్ గజపతిరాజు భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని ఆలోచనలు చేస్తారని, వాటి ప్రతిరూపమే గడిగెడ్డ నుండి విజయనగరం పట్టణానికి త్రాగునీరు లభిస్తోందని మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ అన్నారు. శుక్రవారం కౌన్సిలర్లు, మీడియాతో కలసి గడిగెడ్డ రిజర్వాయర్‌ను మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తోటపల్లి రిజర్వాయర్ నుండి గడిగెడ్డకు నీరు చేరడంతో వేసవిలో పురపాలక సంఘంలో మూడురోజులకు ఒకసారి నీటి సరఫరాకు ఎటువంటి ఆటంకం ఉండదన్నారు. గడిగెడ్డ నుండి చంపావతి నది ఊటబావులకు నీరు చేరుతోందన్నారు. పట్టణంలో అన్ని వార్డులకు సమయపాలన పాటిస్తూ త్రాగునీటి సరఫరాకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారన్నారు. నీటిసరఫరా కాని ప్రాంతాలకు 12 ట్యాంకర్ల ద్వారా నీటిని పురపాలక సంఘం సరఫరా చేస్తోందన్నారు. మాజీ కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజు సూచనల మేరకు ఎమ్మెల్యే మీసాల గీత, తాను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కలసి గడిగెడ్డ నుండి విజయనగరం పట్టణానికి త్రాగునీటిని కేటాయించాలని కోరామన్నారు. తక్షణమే స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జీవోఆర్టీ నెం.826 (27.12.2017), జీవో నెం.153 (27.3.2017)లతో విజయనగరం పట్టణానికి త్రాగునీటి అవసరాల నిమిత్తం గడిగెడ్డ రిజర్వాయర్ నుండి 0.12 టిఎంసిల నీటిని కేటాయించారన్నారు. గడిగెడ్డలో విజయనగరానికి కావాల్సిన అదనపు నీటిని నిల్వ చేయుటకు అమృత పథకంలో 25 కోట్ల రూపాయలతో పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రస్తుతం పనులను త్వరితగతిన పూర్తి చేయుటకు జలవనరుల శాఖవారు కృషి చేస్తున్నారన్నారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని నెలరోజుల క్రితమే 27 లక్షల రూపాయల వ్యయంతో గడిగెడ్డలో అందుబాటులో ఉన్న నీటిని కాలువలు ద్వారా నెల్లిమర్ల వద్ద ఉన్న ఊటబావులకు తరలించి మూడురోజులకు ఒకసారి నీటి సరఫరా చేయుడం జరుగుతోందన్నారు. తదుపరి గడిగెడ్డలో నీటి లభ్యత తగ్గడం వలన సుమారు 120 కిలోమీటర్ల దూరంలో ఉన్న తోటపల్లి రిజర్వాయర్ నుండి గడిగెడ్డకు నీటిని తీసుకురావడం జరిగిందన్నారు. సదరు నీటిని చంపావతి ఊటబావులకు తరలించి వేసవిలో త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారన్నారు. ప్రతిపక్ష నాయకుల అవాకులు చవాకులను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే విజయనగరం పట్టణంలో త్రాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ప్రతిపక్ష నేతల ఇసుక దోపిడీ కారణంగానే త్రాగునీటి సమస్య తలెత్తిందన్నారు. పది సంవత్సరాల ప్రతిపక్ష పార్టీ పాలనలో కనీసం జిల్లాలో ఒక త్రాగునీటి ప్రాజెక్టును కూడా తీసుకురాలేదన్నారు. ముసిడిపల్లి పథకం కూడా తమ హయాంలోనే జరిగిందన్నారు. వేసవిలో ప్రతీ మూడురోజులకు ఒకసారి ఖచ్చితంగా నీటిని సరఫరా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కనకల మురళీ, ఎఎంసి చైర్మన్ సైలాడ త్రినాధ్, కౌన్సిలర్లు మైలపల్లి పైడిరాజు, కోండ్రు శ్రీను, గేదెల ఆదిబాబు, రొంగలి రామారావు, కరణం విజయలక్ష్మి, మేకా అనంతలక్ష్మి, ఉండ్రాళ్ల వెంకటలక్ష్మి, చెన్నా రూపవాణి, పనస భీమారావు, పార్టీ నాయకులు ఎస్‌కెఎం భాష, బలివాడ అప్పారావు, ఆల్తి బంగారుబాబు, కిలాన మహేష్, ఉండ్రాళ్ల వెంకటప్పారావు, కంఠ ఎర్రయ్య, సుంకరి శ్రీనువాసరావు, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రత్నగిరిపై పండిత సదస్యం



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దివ్య కళ్యాణోత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు ప్రతి ఏడాది మాదిరిగానే అనివేటి మండపంలో నూతన వధూవరులైన సత్యదేవుడు అనంతలక్ష్మి అమ్మవార్లను ప్రక్కగా పెళ్లి పెద్దలైన సీతారామచంద్రులను ఆసీనులు గావించి,పూజా కార్యక్రమములు శాస్త్రోక్తంగా నిర్వహించి పండిత సదస్యం నిర్వహించారు.ఈ సదస్సుకు రాష్ట్రం నలుమూలల నుండి వేదపండితులు విచ్చేసి , స్వామి సన్నిధిలో,అనుగ్రహ భాషణం చేశారు.అనంతరం విచ్చేసినవేద పండితులకు, దేవస్థానం వారు తగు రీతిలో సత్కరించి, బహుమతి ప్రధానం చేశారు.ఈ కార్యక్రమం లో ఈఓ ఎంవి సురేష్ బాబు, చైర్మన్ ఐ వి రోహిత్, ఏసిఈరంకి జగన్నాథం, లక్ష్మినారయణ, దేవస్థానం వేదపండితులు,అర్చకులు, పురోహితులు, కళ్యాణ బ్రహ్మ నాగబట్ల.కామేశ్వర శర్మ, ముత్స్య. సత్యనారాయణమూర్తి, పాలంకి. పట్టాభిరామ్ మూర్తి, మొదలగు వారు పాల్గొన్నారు.

## ప్రముఖ సీనియర్ నటుడు

# రాళ్లపల్లి కన్నుమూత



హైదరాబాద్: ప్రముఖ సినీ నటుడు రాళ్లపల్లి వెంకట నర్సింహారావు (73) కన్నుమూశారు. శ్వాసకోశ సంబంధిత వ్యాధితో గత కొంతకాలంగా బాధపడుతున్న ఆయన ఈ రోజు తన నివాసంలో అస్వస్థతకు గురికావడంతో కుటుంబ సభ్యులు ఆస్పత్రిలో చేర్పించారు. ఆరోగ్య పరిస్థితి విషమించడంతో శుక్రవారం సాయంత్రం మాదాపూర్‌లోని మ్యాక్స్‌క్యూర్ ఆస్పత్రిలో చికిత్సపొందుతూ తుదిశ్వాస విడిచారు. కళాకారుడు ఎప్పుడూ నిత్యవిద్యార్థే అని చెప్పే రాళ్లపల్లి 1960లో ముఖానికి రంగులు వేసుకొని నటనా జీవితానికి శ్రీకారం చుట్టారు. అనంతరం 1974లో స్త్రీ చిత్రంతో సినీరంగ ప్రవేశం చేసిన రాళ్లపల్లి.. శుభలేఖ, ఖైదీ, ఆలయశిఖరం, మంత్రిగారి వియ్యంకుడు, అభిలాష, శ్రీవారికి ప్రేమలేఖ, సితార, ఆలాపన, న్యాయానికి సంకెళ్లు, ఏప్రిల్ 1 విడుదల, సూర్య ఐపీఎస్, దొంగపోలీసు, కన్నయ్య కిట్టయ్య, సుందరాకాండ, భలే భలే మగాడివోయ్ తదితర 850కి పైగా చిత్రాల్లో నటించారు. మూడుసార్లు నంది అవార్డులు అందుకున్నారు. 1945 ఆగస్టు 15న అనంతపురం జిల్లా కంబదూరులో జన్మించిన రాళ్లపల్లికి ఇద్దరు కుమార్తెలు. ఒక కుమార్తె మృతి చెందగా.. మరో అమ్మాయి అమెరికాలో ఉంటున్నారు. ప్రస్తుతం ఆయన పార్థివదేహాన్ని ఆస్పత్రిలోనే ఉంచారు.

తెలుగు, తమిళ చిత్రాల్లో హాస్యనటుడిగా ప్రేక్షకుల్లో విశేష ఆదరణ పొందారు. దాదాపు 3 దశాబ్దాలకుపైగా సినీ పరిశ్రమకు ఆయన సేవలందించారు. అక్టోబర్ 10న జన్మించిన రాళ్లపల్లికి విద్యార్థి దశ నుంచే నాటకాల పట్ల ఎంతో మక్కువ. ఆ ఇష్టంతోనే 1979లో సినీ రంగ ప్రవేశం చేశారు. కేవలం హాస్యనటుడిగానే కాకుండా విభిన్న పాత్రల్లో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో రాళ్లపల్లి ఎంఫిల్ చేస్తున్నారు. విలక్షణ నటుడ్ని కోల్పోయినందుకు సినీ అభిమానులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.

# 23న సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు

**జిల్లా ఎన్నికల యంత్రాంగం ముమ్మర ఏర్పాట్లు**

**14 నుంచి 23 రౌండ్లలో 33 గదులలో ఓట్ల లెక్కింపు**

**ఓట్ల లెక్కింపునకు 1386 మంది ఉద్యోగులు నియామకం**

**వీవీ ప్యాట్ ఓట్ల లెక్కింపునకు ప్రత్యేక బూత్‌లు**

**బందోబస్తు భద్రత కోసం 1100 మంది పోలీసులు**

**19, 20న సిబ్బందికి ఆఖరుగా శిక్షణ**

విశాఖ సిటీ :సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు ఈ నెల 23న గడువు సమీపిస్తుండటంతో జిల్లా ఎన్నికల యంత్రాంగం ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నది. ప్రస్తుతం ఈ.వి.ఎమ్ లు భద్రపరిచిన ఏయూ ఇంజినీరింగ్ కళాశాల ఆవరణలోనే 23న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఈ మేరకు అవసరమైన సిబ్బంది నియామకం ప్రక్రియను పూర్తి చేశారు. లెక్కింపు ఇతర పనుల కోసం మూడు వేల మంది ఉద్యోగులను కేటాయించారు. ఏప్రిల్ 11న జరిగిన ఎన్నికల్లో జిల్లాలోని 10 అసెంబ్లీ, మూడు లోక్ సభ స్థానాల్లో 25 లక్షల 70 వేల 850 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అసెంబ్లీ లోక్ సభ నియోజకవర్గాల వారీగా వేరువేరుగా పోలైన ఓట్లను లెక్కించేందుకు 33 గదుల్లో 432 టేబుల్లను ఏర్పాటు చేశారు. అసెంబ్లీ సెగ్మెంట్లకు 210, లోక్సభ నియోజకవర్గాలకు 210 చొప్పున వీటిని కేటాయించారు. ఆయా సెగ్మెంట్ల పరిధిలో ఉండే పోలింగ్ కేంద్రాల సంఖ్యను బట్టి 14 నుంచి 23 రౌండ్లలో ఓట్ల లెక్కింపు చేస్తారు. దీనికి తగ్గట్టుగా లెక్కింపు కేంద్రాల్లో ఏర్పాట్లు చేస్తున్నారు. ఓట్ల లెక్కింపు రెండు రోజుల పాటు సాగిన మొదటి అవగాహన,శిక్షణ కార్యక్రమం గురువారం ముగిసింది. మలి విడత శిక్షణ కార్యక్రమాలను ఈ నెల 19 20 తేదీల్లో నిర్వహిస్తారు. ఈ నెల 23న జరగనున్న ఓట్లు కౌంటింగ్కు 1386 మంది ఉద్యోగులకు శిక్షణ ఇచ్చారు. వీరిలో సూపర్వైజర్లు, సహాయకులు, సూక్ష్మ పరిశీలకులు ఉన్నారు. వీరిని రెండు బృందాలుగా చేసి జాయింట్ కలెక్టర జి. సృజన ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జెసి..2 ఎం.వెంకటేశ్వరరావు, ఆర్డీవోలు తేజ్ భరత్, సూర్య కళ పాల్గొన్నారు. స్వర్ణభారతి స్టేడియమ్,అంబేద్కర్ భవన్లో నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో పోస్టల్ బ్యాలెట్లు,ఈవీఎంలు తెరిచి ఓట్లు ఎలా లెక్కించాలి అనే అంశంపై ప్రతి విషయంలో ఉద్యోగులకు అవగాహన కల్పించారు. లెక్కింపు విధానాలపై కొంతమంది జిల్లా అధికారులను ఏఆర్ఓ లు గా నియమించారు. ఎన్నికల ఫలితాలను మొదటగా సువిధ యాప్ లో అప్లోడ్ చేసిన తర్వాతనే అధికారికంగా ఫలితాలు ప్రకటించాలని జెసి సృజన ఆదేశించారు.

**ఓట్ల లెక్కింపు సిబ్బందికి ప్రత్యేక పాసులు జారీ ....**


ఓట్ల లెక్కింపు కోసం హాజరయ్యే ప్రతి ఒక్కరికి జిల్లా ఎన్నికల యంత్రాంగం ప్రత్యేక పాసులను జారీ చేస్తోంది. లోక్ సభ నియోజకవర్గాలు ఓట్ల లెక్కింపుకు హాజరయ్యే సిబ్బందికి తెలుపు రంగు, అసెంబ్లీ స్థానాల సిబ్బందికి గులాబి రంగు, రాజకీయ పార్టీల ఏజెంట్లకు ఆకుపచ్చ పాసులు ఇస్తున్నారు. ఆయా పాసులు ధరించి వచ్చిన వారిని మాత్రమే ఓట్ల లెక్కింపు కేంద్రంలోకి అనుమతిస్తారు. లెక్కింపు కేంద్రాలు లోపలకి గణన సిబ్బంది, ఆర్ఓ, ఏఆర్ఓలు, కేంద్ర ఎన్నికల పరిశీలకులు తో పాటు కౌంటింగ్ ఏజెంట్లను మాత్రమే లోపలికి అనుమతించనున్నారు. కేంద్ర ఎన్నికల పరిశీలకులుగా మంది అధికారులు ఈనెల 21న విశాఖ కు చేరుతారు.23న ఉదయం ఎనిమిది గంటలకు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు మొదలవుతుంది. మరో అరగంటకు ఈవీఎం ఓట్ల లెక్కింపు ప్రారంభిస్తారు. వి.వి ప్యాట ఓట్ల లెక్కింపుకు వీలుగా ప్రత్యేకంగా బూతులు ఏర్పాటు చేస్తున్నారు. వాటర్ స్లిప్పులు గాలికి ఎగిరిపోకుండా సెగ్మెంట్కు ఒకటి చొప్పున మొత్తం లోక్ సభకు 15, అసెంబ్లీకి 15 మొత్తం 30 బూత్లను ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. వాటి చుట్టూ ఇనుప తీగలతో గ్రిల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఓట్ల లెక్కింపు ఇక ఆరు రోజులు గడువు ఉండడంతో ఆయా కేంద్రాల్లో దగ్గర భద్రతా సిబ్బందికి, ఎన్నికల లెక్కింపు సిబ్బందికి, కౌంటింగ్ ఏజెంట్లకు అల్పాహారము, భోజన ఏర్పాట్లు,త్రాగునీరు ఇతర వసతుల కల్పనపై ఎన్నికల జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో ఏర్పాట్లకు చర్యలు చేపట్టింది. ముప్పై మూడు గదుల్లో ఓట్ల లెక్కింపు కోసం బందోబస్తు, భద్రతకు 1100 మంది పోలీసులను నియమిస్తూ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల ప్రధాన అధికారి కె భాస్కర్ ఆదేశాలుజారీ చేశారు. ఈ మేరకు గురువారం ఆయన నగర పోలీస్ కమిషనర్ మహేష్ చంద్ర లడ్డ, ఇతర సీనియర్ అధికారులు, ఎన్నికల రిటర్నింగ్ అధికారుల తో కలసి వెళ్లి ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో ఓట్ల లెక్కింపు చేస్తున్న ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. పోస్టల్ వోట్లు లెక్కింపుకు మూడు గదులు, మిగతా 30 గదుల్లో ఈవీఎం ఓట్ల లెక్కింపు చెయ్యడానికి అన్ని ఏర్పాట్లు సత్వరం పూర్తి చేయాలని ఆదేశించారు. ఇంతవరకు 32వేల పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వచ్చాయని జిల్లా కలెక్టర్ తెలియజేశారు. పోస్టల్ బ్యాలెట్ స్వీకరణకు ఈ నెల 23వ తేదీ ఉదయం ఎనిమిది గంటల వరకు గడువు ఉందని తెలిపారు. పోస్టల్ ద్వారా వచ్చిన మాత్రమే స్వీకరిస్తామని తెలిపారు.

# నాగకన్య ప్రతీకారం



జై, రాయ్‌లక్ష్మి, వరలక్ష్మిశరత్‌కుమార్, కేథరిన్ నాయకానాయికలుగా నటిస్తున్న తమిళ చిత్రం నీయా-2. ఈ సినిమాను నాగకన్య పేరుతో నిర్మాత కె.ఎస్.శంకర్‌రావు తెలుగులో అనువదిస్తున్నారు. ఎల్.సురేష్ దర్శకుడు. ఈ నెల 24న విడుదలకానుంది. ఈ సందర్భంగా నిర్మాత చిత్ర విశేషాలు తెలియజేస్తూ పాము కథాంశానికి ఆధునిక సాంకేతికతను జోడించి రూపొందిస్తున్న చిత్రమిది. శత్రువులపై ఓ నాగకన్య ఎలా ప్రతీకారం తీర్చుకున్నదనేది ఆకట్టుకుంటుంది. నలభై నిమిషాల పాటు సాగే గ్రాఫిక్స్ సన్నివేశాలు అలరిస్తాయి. పాము నేపథ్య కథాంశంతో వచ్చిన నోము, దేవి, పున్నమినాగు, అమ్మానాగమ్మ తరహాలో తెలుగు ప్రేక్షకుల్ని ఈ చిత్రం మెప్పిస్తుంది. ఇటీవల విడుదలైన ట్రైలర్, పాటలకు మంచి స్పందన లభిస్తున్నది. పాము నేపథ్యంలో వచ్చే సన్నివేశాలు కొత్త అనుభూతికి లోనుచేస్తాయి అని తెలిపారు. బాలశరవణన్, అవినాష్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: షబీర్, సినిమాటోగ్రఫీ: రాజావెల్‌మోహన్.

# ఈ ఆనందాన్ని మర్చిపోలేను



నా ఇరవై ఐదు సినిమాల ప్రయాణంలో ఈ రోజు పొందిన ఆనందాన్ని ఎప్పటికీ మర్చిపోలేను అన్నారు మహేష్‌బాబు. ఆయన కథానాయకుడిగా నటించిన చిత్రం మహర్షి. వంశీపైడిపల్లి దర్శకుడు. దిల్‌రాజు, పీవీపీ, అశ్వనీదత్ నిర్మించారు. బుధవారం చిత్రబృందం ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని సుదర్శన్ థియేటర్‌ను సందర్శించింది. మహేష్‌బాబు మాట్లాడుతూ మురారి సినిమాను ఇదే థియేటర్‌లో చూస్తున్నప్పుడు నాన్న నా భుజంపై చేయివేసి అభినందించారు. ఆ రోజును మరిచిపోలేను. నా కెరీర్‌లో ముఖ్యమైన సినిమాలన్నీ ఈ థియేటర్‌లోనే విడుదలయ్యాయి అని తెలిపారు. దిల్‌రాజు మాట్లాడుతూ మహేష్‌బాబుతో సీతమ్మవాకిట్లో సిరిమల్లె చెట్టు తర్వాత చేసిన నేను చేసిన సినిమా ఇది. ఆయన కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లను సాధించింది.

ఆయన సిల్వర్‌జూబ్లీ సినిమా చేసే అవకాశం మాకు దక్కింది అని చెప్పారు. వంశీపైడిపల్లి మాట్లాడుతూ మహేష్‌బాబు నటించిన సినిమాల్ని చూడటానికి ఉదయం తొమ్మిది గంటలకు థియేటర్ ముందు నిలబడిన రోజులున్నాయి. అలాంటిది ఆయన ఇరవై ఐదో సినిమాకు దర్శకత్వం వహించడం అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు.

# చిత్రభాను

# పూరి అక్షరాల్ని ..నేను అంకెల్ని మేనేజ్ చేస్తాం!

**నటిగా ఇప్పటికీ అవకాశాలు వస్తున్నాయి. నటనకు దూరంగా ఉంటున్నానని చెప్పినా ప్రత్యేక గీతాల్లో నటించమని, మహిళా ప్రధాన చిత్రాలు చేయమని అడుగుతున్నారు. ఆ అవకాశాల్ని తిరస్కరిస్తున్నాను. మళ్లీ తెరపై కనిపించాలనే ఆలోచన లేదు అని చెప్పింది ఛార్మి. కథానాయికగా సినీ ప్రయాణాన్ని ప్రారంభించిన ఆమె తెలుగుతో పాటు, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో అవకాశాల్ని అందిపుచ్చుకొని ప్రతిభను చాటుకున్నది. గ్లామర్ పాత్రలతో పాటు ప్రయోగాత్మక చిత్రాల్లో మెప్పించింది. ప్రస్తుతం నిర్మాతగా తన ప్రయాణాన్ని కొనసాగిస్తున్నది . పూరి జగన్నాథ్‌తో కలిసి ఛార్మి నిర్మిస్తున్న తాజా చిత్రం ఇస్మార్ట్ శంకర్. రామ్ హీరోగా నటిస్తున్నారు. నేడు ఛార్మితో పంచుకున్న ముచ్చట్లివి..**



ఈ పుట్టినరోజు ప్రత్యేకత ఏమిటి?

రామ్ పుట్టినరోజుతో రెండు రోజుల క్రితమే మా సెట్స్‌లో సంబరాలు మొదలయ్యాయి. అదే రోజు టీజర్‌ను విడుదల చేశాం. దానికి మంచి స్పందన లభిస్తున్నది. సినిమా పట్ల మాకున్న నమ్మకాన్ని రెట్టింపు చేసింది. అదే ఈ పుట్టినరోజు స్పెషల్ గిఫ్ట్. టీజర్‌ను తొలిసారి చూడగానే గట్టిగా అరిచేశా. నాకు చాలా నచ్చింది.

టీజర్ చూస్తుంటే పక్కా మాస్ సినిమాలా అనిపిస్తున్నది?

పూర్తిస్థాయి వినోదభరిత కథాంశంతో రూపొందుతున్న చిత్రమిది. ప్రారంభం నుంచి ముగింపు వరకు రామ్ పాత్ర ప్రేక్షకుల్ని నవ్విస్తూనే ఉంటుంది. పూరి శైలి హంగులన్నీ ఉంటాయి. ఆయన అభిమానులందరికి పండగలా ఉంటుంది. విందుభోజనంలా అనిపిస్తుంది. పూరి ఈ సినిమాతో పూర్వ వైభవాన్ని సొంతం చేసుకుంటారనే నమ్మకం ఉంది. హైదరాబాదీ యాసలో రామ్ చెప్పే డైలాగ్‌లు ఆకట్టుకుంటాయి.

ట్విట్టర్‌లో రామ్‌గారు మీకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ మా లేడీ బాస్ అని సంభోదించారు. సెట్స్‌లో బాస్‌లానే వ్యవహరిస్తారా?రామ్ మీకు ఇచ్చిన పుట్టిన రోజు కానుక ఏమిటి?

ఈ ప్రశ్నకు సమాధానం నా దగ్గర లేదు(నవ్వుతూ). స్రవంతి మూవీస్ సంస్థలో గౌరి సినిమా చేస్తున్నప్పుడు రామ్‌తో పరిచయం ఏర్పడింది. అప్పటికి రామ్ ఇంకా హీరో కాలేదు. రామ్ నటిస్తున్న సినిమాను నేను, పూరి జగన్నాథ్ కలిసి నిర్మించడం ఆనందంగా ఉంది.

సినిమాల పరంగా మీ ఇన్‌వాల్వ్‌మెంట్ ఎంత వరకు ఉంటుంది?

కథ, దర్శకత్వం వంటి సృజనాత్మక అంశాలకు పూరి జగన్నాథ్ కెప్టెన్. వాటిలో నేను జోక్యం కలుగజేసుకోను. కథలను అందంగా అర్థవంతంగా చెప్పడంలో ఆయన నిష్ణాతుడు. సృజనాత్మక అంశాలు కాకుండా సినిమా మార్కెటింగ్, ప్రమోషన్, విడుదల లాంటి వ్యవహారాలు నేను చూసుకుంటాను. పూరి జగన్నాథ్ అక్షరాల్ని, నేను అంకెల్ని మేనేజ్ చేస్తుంటాం (నవ్వుతూ).

సినిమా నిర్మాణంలో ఏదైనా నచ్చకపోతే మీ అభిప్రాయం చెబుతుంటారా? అవసరమైన సలహాలు ఇస్తుంటారా?

అందరి మాదిరిగా నేనూ సినిమా అభిమానినే. థియేటర్‌లో ఈలలు వేస్తూ గోల చేస్తూ సినిమాలు చూసే బ్యాచ్ నాది. నిర్మాణంలో అవసరమైనప్పుడు ఓ ప్రేక్షకురాలి దృష్టికోణం నుంచి సలహాలు ఇస్తుంటాను.

తెరపై అలరించిన మీరు ఇప్పుడు నిర్మాణ బాధ్యతల్ని తీసుకోవడం ఎలా అనిపిస్తున్నది?

హీరోయిన్‌గా ఉన్నప్పుడు మనల్ని చూసుకోవడానికి సెట్స్‌లో నలుగురు సిద్ధంగా ఉంటారు. అదే నిర్మాతగా మారిన తర్వాత ఆ నలుగుర్ని మనం చూసుకోవాల్సి ఉంటుంది (నవ్వుతూ). నటించడం, సినిమా నిర్మాణం భిన్నమైన ప్రయాణాలు. రెండింటి మధ్య చాలా తేడాలుంటాయి.

మహిళా నిర్మాతగా మీకు ఎదురయ్యే సవాళ్లను ఎలా ఎదుర్కొంటుంటారు? మహిళలు చిత్ర నిర్మాణంలో రాణించడం సులభమేనని అంటారా?

13 ఏళ్ల వయసులో చిత్రసీమలో అడుగుపెట్టాను. ఆ తర్వాత జ్యోతిలక్ష్మి చిత్రంతో తొలిసారి నిర్మాతగా మారాను. ఆ సినిమాలో నటిస్తున్నప్పుడే హీరోయిన్‌గా ఇదే నా చివరి సినిమా అని నిర్ణయించుకున్నాను. నటిగా చేసిన సినిమాలు సరిపోతాయని అనిపించింది. ఇకపై నిర్మాతగా ప్రయాణాన్ని ప్రారంభించాలని అనుకున్నాను. అందుకు నాకు నాలుగేళ్ల సమయం పట్టింది. అంతేకానీ ఓవర్‌నైట్‌లో ఇదంతా జరగలేదు. సినిమా ఇండస్ట్రీలోనే నేను పెరిగాను. అందుకే నిర్మాత జాబ్ కొత్తగా అనిపించలేదు. ఒకే కుటుంబంలో భిన్నమైన పాత్రను పోషిస్తున్న అనుభూతి కలుగుతున్నది.

నటిగా మళ్లీ పునరాగమనం చేయాలని ఎప్పుడు అనిపించలేదా?

మళ్లీ నటించే అంత టైమ్ లేదు. నటిగా కొనసాగాలంటే చాలా బాధ్యతలు ఉంటాయి. అందంగా ఉండాలి, వర్కవుట్స్ చేయాలి, టైమ్‌కి పడుకోవాలి.. ఇలా ఎన్నో పనులు చేయాలి. ప్రస్తుతం నిర్మాతగా బిజీగా ఉన్నాను. నా వ్యక్తిగత జీవితం కోసం సమయాన్ని కేటాయించే వీలు దొరకడం లేదు.

నిర్మాతగా మారతానంటే ఇంట్లో వారు ఏమన్నారు?

చిన్నతనం నుంచి ఏ పని చేసినా అమ్మానాన్నలు ప్రోత్సహిస్తూనే ఉన్నారు. నాన్నకు ఏది చెప్పినా గుడ్.. గోహెడ్ అని ధైర్యాన్ని చెబుతారు. కుటుంబ సహకారం వల్లే సినిమాల్లో రాణించగలుగుతున్నాను.

ఇండస్ట్రీలో మహిళా నిర్మాతలు తక్కువగా ఉండటానికి కారణం ఏమిటని అనుకుంటున్నారు?

మహిళా నిర్మాతలు ఎందుకులేరు అనే అంశంపై నేను పరిశోధన చేయలేదు. ఎందుకలా జరుగుతుందని ఆలోచించను. ఎవరికి నచ్చిన రంగాన్ని వారు ఎంచుకుంటారు. నాకు సినిమా నిర్మాణం అంటే ఇష్టం. అందుకే ఈ రంగాన్ని ఎంచుకున్నాను.

నిర్మాతగా ఇన్నేళ్ల అనుభవంలో ఏం నేర్చుకున్నారు?

నాలుగేళ్ల ప్రయాణం చాలా నేర్పింది. ప్రతి రోజు కొత్తగానే ప్రారంభమవుతుంది. ఎంత ప్లాన్ చేసినా ఏదో ఒక మలుపు ఎదురవుతూనే ఉంటుంది. ప్రతి రోజు ఓ పజిల్‌లా చిక్కుముడులను దాటాల్సివుంటుంది.

పూరి జగన్నాథ్‌తో మీ అనుబంధం ఎలా ఉంటుంది?

పూరి జగన్నాథ్‌కు, ఆయన సినిమాలకు నేను వీరాభిమానిని. నాన్నే నా జీవితంలో నిజమైన హీరో. ఆయన్ని దేవుడి కంటే ఎక్కువగా భావిస్తాను. నాన్న తర్వాత నేను గౌరవించే వ్యక్తి పూరి జగన్నాథ్.

నిర్మాతగా తదుపరి సినిమా విశేషాలేమిటి?

పూరి కనెక్ట్స్‌లో ఇస్మార్ట్ శంకర్‌తో పాటు ఆకాష్ పూరితో రొమాంటిక్ సినిమాను తెరకెక్కిస్తున్నాం. అనిల్ పాదూరి దర్శకత్వం వహిస్తున్నారు. ఆకాష్ కెరీర్‌లో పెద్ద విజయంగా ఈ సినిమా నిలుస్తుంది.

# శ్రీచరణుల సన్నిధిలో మల్లాది దంపతులు

## శ్రీ రాజశ్యామలా అమ్మవారి ఉత్సవ విగ్రహ స్థాపన



పెందర్తిః జగద్గురు శంకరాచార్య విశాఖ శ్రీ శారదాపీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి వారిని వై.ఎస్.ఆర్.సి.పి విజయవాడ సెంట్రల్ శాసననసభ అభ్యర్ధి మల్లాది విష్ణు దంపతులు కలుసుకుని ఆశీస్సులు గైకొన్నారు. ముందుగా పీఠప్రాంగణంలో గల శ్రీ మేధా దక్షిణామూర్తిని, శ్రీ శారదా స్వరూప రాజశ్యామల అమ్మవారిని, శ్రీ దాసాంజనేయస్వామి వారిని మరియు శ్రీ వల్లీదేవసేన సహిత షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పూజ్య స్వామి వారితో కొంతసేపు ఏకాంతగా చర్చలు జరిపారు.

అలాగే శుక్రవారం సాయం కాలంలో శ్రీ శారద స్వరూపా రాజశ్యామల అమ్మవారి శిలా దేవాలయములో శ్రీ రాజశ్యామలా అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామివారు స్థాపించారు.

# నృసింహజయంతి సందర్భంగా స్వర్ణపుష్పార్చన

## నూతన స్వర్ణపుష్పాలతో పూజలు .. కుటుంబసమేతంగా పూజలో పాల్గొన్న అశోక్ గజపతిరాజు దంపతులు

## పూజలో పాల్గొన్న స్వర్ణపుష్ప దాతలు



సింహాచలం : శ్రీ వరాహలక్ష్మీ నృసింహ స్వామివారికి శ్రీ నృసింహజయంతిని పురస్కరించుకొని స్వామివారికి దాతల విరాళములతో తయారు చేయించిన 108 స్వర్ణపుష్పాలతో ప్రత్యేక పూజలు జరిపారు . సుమారు 110 మంది దాతల వద్దనుంచి పుష్పానికి 64 వేల రూపాయల చొప్పున దాతల వద్దనుంచి స్వీకరించగా భారీ స్పందన రావడంతో 108 పుష్పాలను మొదటగా సిద్ధంచేసి శుక్రవారము నృసింహజయంతి పురస్కరించుకొని ఆలయ అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోకగజపతిరాజు చేతుల మీదుగా స్వామివారికి పుష్పాలను సమర్పించారు. అనంతరం నృసింహునికి అర్చక స్వాములు పుష్పాలతో ప్రత్యేక పూజలు జరిపారు . ఈ పూజలో అశోక గజపతి రాజు మరియు దేవస్థానం ఈ ఓ కె .రామచంద్రమోహన్ కుటుంబ సమేతంగా పాల్గొనగా ధాతలు యావన్మందీ ఈ పూజలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదములు స్వీకరించారు.

### కృష్ణాపురం గోశాలలో ఘనంగా శ్రీ నృసింహ జయంతి

శ్రీ నృసింహస్వామి వారి జయంతి ఉత్సవం కృష్ణాపురం గోశాలలో దేవస్థానం వారు ఘనంగా శుక్రవారం నిర్వహించారు . జయంతిని పురస్కరించుకొని గోశాలలో గల నారసింహుని విగ్రహానికి పూల మాలలతో అలంకరించి స్వామివారికి విశేష అర్చనలు అర్చకస్వాములు జరిపారు. గోశాల ప్రాంగణంలో భక్తుల కొరకు ఆధ్యాత్మిక ప్రవచనములు మరి యు భజనలు, సంకీర్తనలు, మహి ళా భక్తుల కోలాటం మొదలగు ఆధ్యాత్మిక కార్యక్రమ ములుతో జయంతి ఉత్సవం ఘనంగా నిర్వహించారు.



ఈ ఉత్స వానికి సింహాచలం చుట్టుప్రక్కల ప్రాంత ప్రజలు భారీ ఎత్తున హాజరై స్వామి వారి తీర్థప్రసాదములు స్వీకరించారు .

## మక్కా మసీదు అభివృద్ధికి

# సీఎంఆర్ సంస్థ రూ. 3 లక్షల విరాళం



మక్కా మసీదు అభివృద్ధికి సీఎంఆర్ యాజమాన్యం. 3 లక్షలు విరాళం మరియు సి.ఎం.ఆర్. ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు మరియు రంజాన్ తోఫా వితరణ

జగదాంబ జంక్షన్, మక్కా మసీదు నందు ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా సి.ఎం.ఆర్. అధినేత మావూరి వెంకటరమణ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు మరియు తోఫా వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

సి.ఎం.ఆర్. అధినేత మావూరి వెంకటరమణ మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా మా సి.ఎం.ఆర్. తరఫున మన ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వటం నాకు చాలా ఆనందంగా ఉంది. ఈ రంజాన్ తోఫాకు డ్రై ఫ్రూట్స్‌తో తయారు చేసిన 20 వేల ప్యాకెట్లను సిద్ధం చేయడం జరిగింది. రంజాన్ తోఫా వితరణ కార్యక్రమాన్ని మన విశాఖపట్నంలోనే కాకుండా విజయనగరం, శ్రీకాకుళం, తూర్పు గోదావరి, గుంటూరు జిల్లాలలో ప్రతి ఏడాది లానే ఈ ఏడాది కూడా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు మరియు రంజాన్ తోఫా వితరణ చేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మక్కా మసీదు ప్రెసిడెంట్ మునీర్ మాట్లాడుతూ సి.ఎం.ఆర్. సంస్థ ప్రతి సంవత్సరం తమకు ఇఫ్తార్ విందు ఇవ్వడం తమకు ఎంతో ఆనందంగా ఉందన్నారు.

మక్కా మసీదు ప్రెసిడెంట్ మునీర్ మరియు మసీదు సభ్యుల కోరిక మేరకు మసీదు అభివృద్ధి పనులకు సి.ఎం.ఆర్. అధినేత మావూరి వెంకటరమణ రూ. 3లక్షలు విరాళంగా ఇవ్వడం జరిగింది.

## విజయవాడలో

# కరుడు గట్టిన దొంగలు అరెస్టు



విజయవాడ : గత కొన్నేళ్లుగా అనేక నేరాలకు పాల్పడిన అంతర్‌రాష్ట్ర దొంగల ముఠాను విజయవాడ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి రూ.54.60 లక్షల విలువైన 1258 గ్రాముల బంగారు ఆభరణాలను, 17.2 కిలోల వెండితో పాటు రూ. 9.65 లక్షల నగదు, ల్యాప్‌టాప్, రెండు కార్లు స్వాధీనం చేసు కున్నట్టు విజయవాడ నగర పోలీస్ కమిషనర్ ద్వారకా తిరుమల రావు వెల్లడించారు. మొత్తం ఆరుగురు సభ్యుల ముఠాలో ఇద్దరు ఇప్పటికే జైలులో ఉన్నారని తెలిపారు. ఈ ముఠాలో నాగరాజు నాయక్ అనే వ్యక్తిపై ఇప్పటివరకు 140 కేసులు ఉన్నాయని సీపీ చెప్పారు. గుంటూరు జిల్లాకు చెందిన పుల్లేటికుర్తి బుజ్జి అనే మరో కరుడుగట్టిన దొంగతో పరిచయం ఏర్పచుకొని 2007 నుంచి నాగరాజు తెలుగు రాష్ట్రాల్లో దొంతనాలు చేశాడని వివరించారు. పుల్లేటికుర్తి ఉమామహేశ్వరావు (బుజ్జి)పై ఇప్పటివరకు 300కు పైగా కేసులు ఉన్నాయన్నారు.

# క్యూనెట్ గుట్టు రట్టు..

## రోజు రోజుకు పెరుగుతున్న క్యూనెట్ కంపెనీ బాధితులు .

## ఆశల పల్లకిలో నిరుద్యోగులు .. చోద్యం చూస్తున్న పోలీసులు ..

మద్రిపాలెం : డబ్బు ఆశ చూపి వేల సంఖ్యలో బాధితులకు కుచ్చుటోపి పెట్టిన క్యూనెట్ మోసగాళ్ల చెరలో రోజు రోజుకు పెరుగుతున్నారు .విశాఖ పట్నం హైదరాబాద్ విజయవాడ , సైబరాబాద్ ప్రధాన కేంద్రాలుగా చేసుకొని . నిరుద్యోగులను, అమాయకులను ట్రాప్ చేసి చైన్ సిస్టమ్ ద్వారా ప్రైజ్ మనీ, కమీషన్లు మరియు ఉద్యోగాలు వస్తాయంటూ నమ్మించి మోసాలకు వీరు పాలపడుతున్నారు .తాజాగా ఓ వ్యక్తి ఇచ్చిన పిర్యాదు ఆధారంగా వి అర్ 1 గ్రూప్ ఆఫ్ ఇన్డర్ప్రైస్ (క్యూనెట్) కంపెనీ ద్వారా వివిధ ప్రాంతాల వారికి ఫోన్ల ద్వారా ఫోన్ చేసి పేపర్ ప్రకటన ద్వారా ఉద్యోగాలు ఇస్తామంటూ నమ్మబలికి లక్షల రూపాయలు దండుకుని బోర్డు తిప్పేశారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు ఈ మేరకు ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్లో బాధితులు పిర్యాదు చేసారు .ముఖ్యంగా ఆయా వాయిదాల పద్ధతిలో కంప్యూటర్ ఆపరేటర్లు ఇతర్రతా సూపర్ వైజర్లు ఉద్యోగాలు ఇప్పిస్తామని నెలకు రూ 30 వేల వరకు ఆదాయం వస్తుంది అని నమ్మ బలికి లక్సల రూపాయలు దండుకొని మొకం చాటేసి బోర్డులు తిప్పారని బాధితులు పేర్కొన్నారు .బాధితుల ఫిర్యాదు మేరకు ఎయిర్ పోర్టు పోలీస్ స్టేషన్ సీఐ జె . శ్రీనివాసరావు నేతృత్వంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు . రంగంలోకి దిగిన సైబరాబాద్ ఈవోడబ్ల్యూ(ఎకానిమిక్స్ అఫెన్స్ వింగ్) అధికారులు మల్టిలెవల్ మార్కెటింగ్ గ్యాంగ్ గుట్టు రట్టు చేశారు. సైబరాబాద్ పరిధిలో క్యూనెట్ మోసంపై 14 కేసుల నమోదయినట్టు పోలీసు కమిషనర్ ఇటీవల సజ్జనార్ మీడియాకు తెలిపారు. దేశవ్యాప్తంగా క్యూనెట్ బ్యాంకు అకౌంట్లను, గోదాంలను సీజ్ చేసినట్లు వివరించారు. అరెస్టు చేసిన 58 మందిని రిమాండ్‌కు తరలిస్తున్నట్లు తెలిపారు. ఇక ఇప్పటికే క్యూనెట్ చైర్మన్ మైకెల్ ఫెరారిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్న విషయం తెలిసిందే.



### రూ. 1,000 కోట్ల మోసం

బిజినెస్ ప్లాన్ ఉందని అమాయక, నిరుద్యోగ యువకులను టార్గెట్ చేస్తూ ముగ్గులోకి దింపి కోట్ల రూపాయలు కొల్లగొట్టిన కేటుగాళ్లను ఆరెస్టు చేసినట్లు సైబరాబాద్ పోలీసు కమిషనర్ తెలిపారు. పలు రాష్ట్రాల్లో అదుపులోకి తీసుకున్న నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టిన అనంతరం సజ్జనార్ పలు విషయాలు వెల్లడించారు. వివధ రకాల కేసుల్లో మొత్తం 58 మందిని అరెస్టు చేశాము. క్యూనెట్ సంస్థ సుమారు వెయ్యి కోట్ల రూపాయల విలువైన మోసాలకు పాల్పడినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ముఠాలో ముగ్గురు బ్యాంక్ ఉద్యోగులు కూడా ఉన్నారు. వారిని కూడా అదుపులోకి తీసుకున్నాం. 2001 నుంచి వీళ్ల వ్యాపారం చేస్తున్నారు. కచ్చితంగా అందరిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అంటూ వివరించారు.

# రూ.5/-కే యానాంలో మన భోజనం

## ఒక్క భోజనం తయారీకి రూ. 35

## జూన్ నెల 6 న పారభం...మంత్రి మల్లాడి

యానాంః నియోజకవర్గంలో జూన్ ఆరో తారీకు నుండి ఓల్డ్ ఏజ్ హోమ్ ద్వారా రూ 5 రూపాయలకే వేడివేడి భోజనం అందించనున్నట్లు పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు అన్నారు. స్థానిక మెట్టుకూరులో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఓల్డ్ ఏజ్ హోమ్ స్వచ్ఛంద సంస్థల ద్వారా దాతల సహకారంతో ఇప్పటికే 65 లక్షల రూపాయలతో ఐజీనిక్ క్యాంటీన్ నిర్మాణం చేపట్టామని ఒక బస్సును ఏర్పాటు చేసి దాని ద్వారా యానం నియోజకవర్గంలోని 10 సెంటర్‌లో గ్రామాలలో ప్రతిరోజు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు సుమారు వెయ్యి మందికి 5 రూపాయలకే వేడివేడి భోజనం రెండు కూరలు, సాంబారు, పెరుగుతూ అందించే విధంగా ఏర్పాట్లు చేపడుతున్నామన్నారు.

ఒక్క భోజనం తయారీకికి రూ 35 రూపాయలు అవుతుందని 5 రూపాయలకే అందించడం వల్ల ఏడాదికి కోట్లాది రూపాయలు అవసరమని దీనికి సంబంధించి ఇప్పటికే పలువురు దాతలను సంప్రదించడం జరిగిందని వారు అందించిన సహకారంతో ఈ భోజనం కార్యక్రమం చేపట్టనున్నామన్నారు. పేదలకు సహాయ సహకారాలు అందించాలని దాతలు ముందుకు రావాలని సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు

## ప్రపంచకప్ ప్రైజ్‌మనీ ఎంతో తెలుసా?

# గెలిచిన జట్టుకి భారీ నజరానా

లార్డ్స్: మే 30 నుంచి ఇంగ్లండ్, వేల్స్‌లో ప్రారంభమయ్యే ప్రపంచకప్ 2019 వేడుకకు సర్వం సిద్ధమైంది. ఐపీఎల్ ముగియడంతో కొందరు ఆటగాళ్లు కుటుంబంతో సమయం గడుపుతుండగా మరికొందరు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఈసారి ఇంగ్లండ్, భారత్, ఆసీస్ జట్లు బలంగా కనిపిస్తున్నాయి. మరోవైపు మిగతా జట్లని తక్కువ అంచనావేయలేని పరిస్థితి.

ఇదిలా ఉండగా ఈసారి కప్ అందుకోబోయే జట్టుకు ఐసీసీ భారీ నజరానా ప్రకటించింది. విశ్వవిజేతగా నిలిచిన జట్టుకు అత్యధికంగా నాలుగు మిలియన్ డాలర్ల నగదు బహుమతి లభించనుంది. అంటే భారత కరెన్సీలో దాదాపు రూ.28 కోట్లకుపైగానే. అలాగే రన్నరప్‌కు రెండు మిలియన్ డాలర్లు(రూ.14 కోట్లకుపైగా), సెమీఫైనల్లో ఓటమిపాలైన రెండు జట్లకు చెరో 8 లక్షల డాలర్లు(దాదాపు రూ.5కోట్లకుపైగా) అందుతాయి. లీగ్ దశలో గెలిచే ప్రతి మ్యాచ్‌కు 40 వేల డాలర్ల చొప్పున విజేతలు గెలుచుకోనున్నారు.

ఇక లీగ్ దశలోనే నిష్క్రమించే ప్రతీ జట్టుకు లక్ష డాలర్లు నగదు నజరానా అందనుంది. మొత్తం 46 రోజుల సంగ్రామం. మే 30 నుంచి జులై 14 వరకు కొనసాగనుంది.

45 మ్యాచులు రౌండ్‌రాబిన్ పద్ధతిలో జరగనున్నాయి. ప్రతీ జట్టు మిగతా జట్లతో ఒక్కో మ్యాచ్ ఆడాలి. లీగ్‌దశ ముగిసేసరికి ఎవరైతే తొలి నాలుగు స్థానాల్లో నిలుస్తారో వారే సెమీఫైన ల్‌కు అర్హత సాధిస్తారు. జులై 9న ఎడ్జ్‌బాస్టన్‌లోని ఓల్డ్ ట్రఫోర్డ్‌లో ఒక సెమీఫైనల్, 11న ఎడ్జ్‌బాస్టన్‌లోని బర్మింగ్‌హామ్‌లో మరో సెమీఫైనల్ జరుగుతుంది. ఇక చివరగా జులై 14న ప్రతిష్ఠాత్మక మైదానం లార్డ్స్‌లో తుదిపోరు ఉండనుంది.

ఇంగ్లండ్, వేల్స్ సంయుక్తంగా ఇదివరకు 1975, 1979, 1983, 1999లో ప్రపంచకప్ వేడుకలు నిర్వహించాయి. ఇరవై ఏళ్ల తర్వాత మళ్లీ ఇప్పుడు అక్కడ ఈ మెగా ఈవెంట్ జరగనుంది. అయితే ఆసీస్ జట్టు అత్యదికంగా ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచింది. వెస్టిండీస్, భారత్ రెండేసిసార్లు, పాక్, శ్రీలంక జట్లు చెరోసారి ఛాంపియన్లుగా నిలిచాయి.








Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com